మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి.. అందుకే దేవుడు మీద కానీ మహానుభావుల మీద కానీ ఆధారపడవద్దు

- బీఆర్ అంబేద్కర్


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 153 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (02-07-2023) | పేజీలు : 9


### వైసీపీ విశిష్ట పాలనలో

# రాష్ట్ర పంటగా గంజాయి.. రాష్ట్ర ఆయుధంగా గొడ్డలి..

**భీమవరం, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ప్రజలు బలంగా నమ్మి 151 మంది ఎమ్మెల్యేలు, 30 మంది పార్లమెంటు సభ్యులను వైసీపీకి ఇస్తే వీరు చేసిందేమిటంటే.. రాష్ట్ర పంటగా గంజాయిని చేశారు. రాష్ట్ర ఆయుధంగా గొడ్డలిని మార్చారు. ఇదీ వైసీపీ విశిష్ట పాలన. ఇదే వైసీపీ చేసిన ఆంధ్రా అభివృద్ధి. పార్టీ పేరులో యువజన, శ్రామిక, రైతు కాంగ్రెస్ గా పెట్టుకున్న వైసీపీ యువజనులకు ఉద్యోగాలను దూరం చేసింది. శ్రామికులకు ఉపాధి లేకుండా చేసింది. రైతులకు గిట్టుబాటు ధర రాకుండా అడ్డుకుంది. పార్టీ పేరులోని వర్గాలనే దగా చేసిన వైసీపీ, రాష్ట్రంలోని అన్ని వర్గాల బతుకులను నాశనం చేసిందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. వారాహి విజయయాత్రలో భాగంగా శుక్రవారం భీమవరం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... "గాంధీ తన జీవిత చరిత్ర రాసిన మై ఎక్స్ పెర్మెంట్స్ విత్ ట్రూత్ (సత్యశోధన) అనే పుస్తకం మాదిరిగా ఈ సీఎం జగన్ సైతం మై ఎక్స్ టార్సన్స్ ఇన్ ఏపీ స్టేట్ (అస్యతశోధన) పేరుతో పుస్తకం రాయొచ్చు. పూటకో అబద్ధం... రోజుకో నేరం అన్నట్లు సాగుతున్న వైసీపీ పాలనకు ఇది సరిగ్గా సరిపోతుంది. తాత ఒడిలో ఆడుకుంటూ, యుక్త వయసులోనే సబ్ ఇన్స్పెక్టర్ ప్రకాశ్ బాబును పోలీస్ స్టేషన్లోనే కొట్టి, లాకప్ లో వేసిన నేర చరిత ఉన్న ముఖ్యమంత్రికి.. సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణం రాజును పోలీస్ స్టేషన్లో చితక కొట్టించడం పెద్ద పని కాదు. దానికి ఆశ్చర్యపోవల్సిన అవసరం లేదు. పోలీసు వ్యవస్థపై పూర్తి నమ్మకం, గౌరవం లేని వ్యక్తికి ఈ రోజు ఆ శాఖ అధికారులు సెల్యూట్ చేస్తున్నారు. ఇలాంటి రాష్ట్రంలో నేను పుట్టినందుకు నిజంగా సిగ్గు అనిపిస్తోంది. యువతను నిరాశలోకి నెట్టేస్తున్నారు.

కలల ఖనిజాలతో, ఆకాశమంత ఆశయాన్ని నింపుకొని, పట్టం కట్టే ప్రతిభే దారి చూపుతుందని భావించిన యువతకు ఈ వైసీపీ ప్రభుత్వం రూ.5 వేల గౌరవ వేతనాన్ని ఇచ్చే వాలంటీరు ఉద్యోగాలను ఇచ్చింది. అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఏటా జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన పెద్దమనిషి, తర్వాత వాలంటీర్ ఉద్యోగాలను భర్తీ చేసి మమ అనిపించారు. ఓ వైపు వయసు మీరుతూ, మరోవైపు సమర్థత తగ్గుతూ నిరాశలోకి జారిపోతున్న యువతకు వైసీపీ ప్రభుత్వం మొండిచేయి చూపింది. పరిశ్రమలు తీసుకొస్తామని, వాటిలో 70 శాతం ఉద్యోగాలు యువతకు ఇస్తామని చెప్పిన వైసీపీ నాయకుడు ఉన్న పరిశ్రమలనే బయటకు పంపేశాడు. ఐటీ ఉద్యోగాలు వస్తాయని చెప్పి, ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేకపోయారు. ఇక వైసీపీ పార్టీలో రెండో అక్షరం అయిన శ్రామికులకు వైసీపీ అధికారంలోకి రాగానే కష్టాలు. మొదలయ్యాయి, ఇసుక కొరత దెబ్బకు 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డెక్కారు. సుమారు 32 మంది భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక, ఇల్లు గడవక ఆత్మహత్యలు చేసుకున్నారు. 50 వేల మంది కార్మికులకు ఉపాధి చూపే ఇసుక కాంట్రాక్టును కేవలం 3 కంపెనీలకు కట్టబెట్టి వారి ఉసురుపోసుకున్నారు. ఇక వైసీపీ పార్టీలోని రైతు అనే పదానికి పూర్తిగా అన్యాయం చేశారు. లాభసాటి ధర దేవుడెరుగు.. గిట్టుబాటు ధర కూడా రాక క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. కోనసీమ లాంటి ప్రాంతంలోనూ రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే స్థాయికి వచ్చారు. అసలు రైతు భరోసా కేంద్రాలు దిష్టిబొమ్మల్లా తయారయ్యాయి. అక్కడ సిబ్బంది ఉండరు.. ఉన్నా వారితో రైతులకు ఏ మాత్రం ప్రయోజనం ఉండటం లేదు.

**ఆక్వాపై జె ట్యాక్స్ ఎఫెక్ట్**

ఇక ఆక్వా రైతులకు ఫీడ్ ధరలు గుదిబండలా మారాయి. కొత్తగా జీ టాక్స్ పేరుతో వైసీపీ నాయకుల ఆక్వా పీడులో వసూళ్లకు తెరలేపడంతో పీడ్ ధర టన్నుకు రూ.16 వేలు పెరిగింది. ఆక్వా రైతులకు రూ.1.50 పైసలకే విద్యుత్ ఇస్తానన్న హామీని వైసీపీ నాయకులు వదిలేశాడు. సెరీ కల్చర్ రైతుకు ప్రొత్సాహాలు లేవు. ప్రతి దానికి పవన్ కళ్యాణ్ వచ్చి అడిగితే గాని వైసీపీ ప్రభుత్వం స్పందించదా..? రైతులకు రావల్సిన డబ్బులు వేయడా..? పార్టీలోని మూడు అక్షరాలకు ప్రతిరూపమైన వర్గాలనే కాదు... సమాజంలోని అన్ని వర్గాలను విచ్ఛిన్నం చేసేలా వైసీపీ పాలన సాగుతోంది.

**యువతను ఎంటర్ ప్రెన్యూర్స్ గా చూడాలి**

రాష్ట్ర యువతలో అద్భుతమైన నైపుణ్యాలున్నాయి. ఎక్కడికో వెళ్లి వాటిని ఇతర కంపెనీల కోసం వాడుతున్నారు. తెలివితేటలు, సత్తా, శక్తి బాధపడితే అది సమాజానికి కూడా మంచిది కాదు. నేను ఎంత నడిచినా గమ్యం చేరలేను అని యువత భావిస్తే వారి ఆలోచన నిర్వీర్యం అవుతుంది. జనసేన ప్రభుత్వంలో యువతను ఓ ఎలన్ మాస్క్, ఓ సత్య నాదెళ్ల, ఓ సుందర్ పిచాయ్ వంటి గొప్ప స్థానాల్లో చూసేలా విధానాలు ఉంటాయి. వారిలో ఉన్న కొత్త ఆలోచనలు బయటకు తీసి, వారిని గొప్ప ఎంటర్ ప్రెన్యూర్స్. గా తీర్చిదిద్దుతాం. దామాషా పద్ధతి ప్రకారం ప్రతి నియోజకవర్గంలో 500 మంది యువతను ఎంపిక చేసి, వారిలోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి పదిమందికి ఉపయోగపడేలా చూస్తాం. వైసీపీ ప్రభుత్వం మాదిరి రూ.5 వేల గౌరవ వేతనం ఉద్యగం ఇచ్చి, గొప్పలు చెప్పుకోవడం కాదు... యువత రాష్ట్రం పేరును ఖండాంతరాలకు విస్తరించేలా


వివరాలు 4 లో ...


- సీఎం తన అరాచకాలపై ఆత్మకథను 'మై ఎక్స్ టార్షన్స్ ఇన్ ఏపీ స్టేట్' పేరుతో రాయాలి
- జాబ్ క్యాలెండర్ అని చెప్పి వాలంటీరు ఉద్యోగాలు ఇచ్చారు.
- వైసీపీ పేరులోని మూడు వర్గాలనూ ఈ ముఖ్యమంత్రి ముంచేశారు
- తన పేరులోని చివరి పదాన్ని వదలని ముఖ్యమంత్రి క్లాస్ వార్ అంటే నవ్వొస్తోంది.
- ఆయనేమైనా పుచ్చలపల్లి సుందరయ్యా? కొండపల్లి సీతారామయ్యా ?
- జగన్... మీ వ్యక్తిగత చిట్టా విప్పితే చెవుల్లోంచి రక్తం వస్తుంది.
- రాష్ట్ర అప్పుల వల్లే మనం వెనుకబడ్డాం
- మద్య నిషేధం అని చెప్పి రూ. లక్ష కోట్ల మద్యం అమ్మిన ఘనత జగన్ రెడ్డిదే..
- శ్రీవాణి ట్రస్టు నిధులపై అబద్ధం ఆడితే నాశనం అవుతారు.
- వారాహి విజయయాత్ర భీమవరం బహిరంగ సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

# సంస్కారం మరచిపోయి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి

- పాలసీల మీద సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలా..?
- ఈ ముఖ్యమంత్రి తీరును ప్రజలంతా గమనిస్తున్నారు
- 2024 సంవత్సరమే వైసీపీకి చివరి గడువు
- ప్రజాధనంతో నిర్వహించే సభలను సీఎం రాజకీయ విమర్శలకు వాడుకుంటున్నారు
- జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**భీమవరం, (జనస్వరం) :** సమయం సందర్భం లేకుండా ప్రతి పక్షాలపైన నోటికొచ్చినట్లు మాట్లాడే ముఖ్యమంత్రి ఉండటం ఆంధ్రప్రదేశ్ ప్రజల దౌర్భాగ్యం. పాఠశాలల్లో చదివే పిల్లలకు సంబంధించిన కార్యక్రమంలో ఏ మాట్లాడాలో కూడా తెలియ కుండా ఇష్టానుసారం మాట్లాడటం ముఖ్య మంత్రికి చెల్లింది. అసలు ప్రజాధనంతో నిర్వహించే ప్రభుత్వం కార్యక్రమాన్ని రాజకీయ విమర్శలకు వాడుకోకూడదన్న ఇంగితం కూడా తెలియక పోవడం అత్యంత దురదృష్టకరమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. భీమవరంలో ఆయన బుధవా రం మీడియాతో మాట్లాడుతూ "పిల్లలకు ప్రభుత్వం ఏ చేయబోతుందో చెబుతూ, తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి హోదాలో సందేశం ఇవ్వవలసిన జగన్ రెడ్డి దాన్ని మర్చిపోయారు. నాడు-నేడు అని గొప్పలు చెప్పుకొనే ముఖ్యమంత్రి సంస్కారం మరిచి మాట్లాడారు. పవన్ కళ్యాణ్ లారీల్లో తిరిగితే మీకేం టి..? ఆయన నిత్యం ప్రజల్లోనే తిరుగుతున్నారు. మీరు మాత్రం ప్రజా సమస్యలను గాలికి వదిలి నిత్యం హెలికాప్టర్‌లో తిరుగుతున్నారు. రూ.6 కోట్ల తో నిర్వహిం చిన ప్రభుత్వ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగత విమర్శలకు ఉపయో గించు కోవడం వైసీపీ ప్రభుత్వ పాలన తీరుకు నిదర్శనం. ఈ ముఖ్యమంత్రికి ఏ మాత్రం రాష్ట్రంపై ప్రేమ ఉన్నా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మీద, ప్రజలకు అందాల్సిన సుపరిపాలన మీద మాట్లాడాలి. దాన్ని వదిలేసి పూర్తిగా హోదా మరిచి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికే వైసీపీ పాలనను తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. వైసీపీకి 2024 చివరి ఎన్నికలు. ప్రజలను సంక్షేమం అనే భ్రమలో పెట్టి, రాష్ట్రంలో గంజాయి ని బహిరంగ వ్యాపారం చేశారు. ఇసుక, గంజాయి మాఫి యాలో వైసీపీ నాయకులు కూరుకుపోయారు. వాటిని ఎలా నిరోధించాలనే అంశాలను మాట్లాడాల్సిన సీఎం కేవ లం పవన్ కళ్యాణ్ సభలకు వస్తున్న స్పందన చూసి మతి చలించి మాట్లాడుతున్నట్లుగా ఉంది. పవన్ కళ్యాణ్ ప్రభుత్వ పాలసీలు, పని తీరు, ప్రజలకు జరుగుతున్న ఇబ్బందులు, వ్యవస్థల్లోని లోపాల గురించి బహిరంగసభల్లో మాట్లాడుతుంటే, వాటికి సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలు చేయడం దిగజారుడుతనమే. ముఖ్యమంత్రి హోదాను మరచి పవన్ కళ్యాణ్‌పై వ్యాఖ్యలు చేయ డం దారుణం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ విధంగా వ్యవహరించాలో కూడా తెలియని వ్యక్తులు ఆ స్థానంలో కూర్చున్నందుకు సిగ్గుపడాలి"అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, పార్టీ నేతలు మల్లినీడి తిరుమల రావు, ఇంకి సూర్యారావు, కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ఏరులై... మనుగడ భారమై!

- రూ. లక్ష కోట్లు దాటిన మద్యం అమ్మకాలు
- మద్య నిషేధంపై జగన్ హామీలు హుళక్కి
- మద్యం ఆదాయంపైనే ఆధారపడిన సర్కారు
- ఏటికాయేడు పెరుగుతున్న మద్యం విక్రయాలు
- అమ్మకాల్లో అడ్డంగా దోపిడీ

"అంధరూ షప్పట్లు కొట్టండి... మన రాష్టరం కొత్త రికార్డు సృష్టించింధి... ఈ షందర్భంగా మందు కొడదాం పద బ్రదర్... హిక్!" – ఇది ఎవడో తాగి వాగుతున్న జోక్ కాదు. మద్యం మత్తులో అణగారిపోతున్న లక్షలాది మంది సామాన్య, మధ్యతరగతి కుటుంబాల సాక్షిగా సిగ్గు పడుతూ, తలవంచుకుని చెప్పుకోవాల్సిన నగ్నసత్యం! నిజమే... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మద్యం అమ్మకాల్లో కొత్త శిఖరాలకు చేరుకుంది. "మద్య నిషేధమే మా లక్ష్యం" అంటూ పాదయాత్రల నాడు ఊరూవాడా ఊదరగొట్టిన జగన్ అధికారం చేపట్టిన ఈ నాలుగేళ్లలో మద్యం అమ్మకాల మొత్తం ఇప్పటి వరకూ ఎంతో తెలుసా? ఏకంగా రూ. 1,00,000 కోట్లకు పైమాటే! ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను తీసుకున్నా, విభజన తర్వాత రాష్ట్రాన్ని తీసుకున్నా ఇదే సరికొత్త రికార్డు! ఈ రికార్డు పేరు చెప్పుకుని మందుబాబులు పార్టీ చేసుకుంటే చేసుకోవచ్చుగాక... కానీ ఇది మాత్రం ఘనంగా చెప్పుకోవలసిన విషయమేమీ కాదు. ఎందుకంటే మీటనొక్కే పథకాల ద్వారా వైకాపా ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నట్టు గొప్పగా చెప్పుకుంటున్న సంక్షేమ పథకాలకు మూడొంతుల నిధులు మద్యం అమ్మకాల ద్వారానే లభిస్తున్నాయనేది చేదు నిజమే. ఇచ్చినట్టు ఇస్తూనే మద్యం వ్యసనాన్ని పెంచి పోషిస్తూ, ఆ మద్యం ధరలను కూడా అన్యాయంగా అధికంగా వసూలు చేస్తూ తిరిగి ప్రజల నుంచే జగన్ సర్కారు లాక్కుంటున్న సొమ్ము ఇది. నాలుగేళ్లలో లక్ష కోట్ల రూపాయలను దాటిన మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి లభిస్తున్న ఆదాయాన్ని లెక్కగడితే అది రూ. 86,722 కోట్లని తేలుతోంది. భర్త తాగుడుకు అలవాటు పడితే, వస్తున్న ఆదాయంలో అధికభాగాన్ని వ్యసనానికే ఖర్చు చేస్తుంటే ఆ కుటుంబం నానాటికీ అణగారిపోతుందనే కఠోర వాస్తవాన్ని గుర్తిస్తే... మద్యం అమ్మకాల రికార్డు వెనుక చితికిపోతున్న బతుకులెన్నో కళ్ల ముందు దర్శనమిస్తాయి. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుండి పరిశీలిస్తే సగటున రోజుకు రూ. 80 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నట్టు బోధపడుతుంది. నెలకు ఎంత లేదన్నా రూ. 2300 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఇలా 2019-20 నుంచి అధికారిక లెక్కలను బట్టి చూసినా ఈ నాలుగేళ్ల మూడు నెలల్లో మొత్తం రూ. 1,01,599 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి.

**బాగుపడని బతుకులు...**

మీటల పథకాల ద్వారా ఇంతవరకు దాదాపు మూడు లక్షల కోట్ల రూపాయలను ప్రజల ఖాతాల్లోకి జమ చేశామంటూ గొప్పగా చెబుతున్న జగన్ హయాంలో సామాన్యుడి బతుకులేమైనా బాగుపడ్డాయా అని నిశితంగా పరిశీలిస్తే మనుగడ భారమైన ఉదాహరణలే సమాజంలో అడుగడుగునా కనిపిస్తున్నాయి. ఉదాహరణకు రోజువారీ కూలీపై ఆధారపడి జీవించే వారినే తీసుకుంటే వారి ఆదాయం పెరిగిందేమీ లేకపోగా, ఉపాధి అవకాశాలు కూడా మృగ్యమైపోతున్న పరిస్థితులే గోచరిస్తాయి. నిర్మాణ రంగం కుదేలవడంతో చాలా రంగాల్లో పని చేసే కూలీలు దెబ్బ తిన్నారు. తాపీ పనివాళ్లు, రవాణా కూలీలు, సెంట్రింగ్ కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, పెయింటర్లు, కార్పెంటర్లు, టైల్స్ మార్బుల్ పనివారు... ఇలా ఎన్నో రంగాల ఉపాధిపై వ్యతిరేక ప్రభావమే పడింది. పేదలు, సామాన్యుల ఆదాయం పెరగకపోగా మరో పక్క మద్యం ధరలు మాత్రం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. గతంలో ఒక క్వార్టర్ మందు ఖరీదు రూ.90 ఉంటే జగన్ హయాంలో అదే మందు కోసం రూ. 200 వెచ్చించాల్సి వస్తోంది. దీంతో మందుబాబులు గతంలో తమ ఆదాయంలో పావు వంతు మద్యానికి ఖర్చు చేస్తే ఇప్పుడు దాదాపు సగం వరకు పెట్టాల్సి వస్తోంది. దీంతో మందుబాబుల ఇళ్లల్లో మహిళల ఆవేదనకు అంతులేకుండా పోతోంది.

**జగన్ చెప్పిందొకటి... చేస్తున్నదొకటి...**

జగన్ పాదయాత్రల సమయంలో ఒకలాగా, ముఖ్యమంత్రిగా మారాక ఇంకొకలాగ మాట్లాడారు. మద్యం విషయంలో ఇప్పటికీ మాటలు మారుస్తూనే ఉన్నారు. ఒక్కసారి ఈ నిబద్ధత లేని మాటలేంటో గుర్తుచేసుకుందాం.

– "మద్య నిషేధం చారిత్రక అవసరం. మద్యంపై ఆదాయమంటే రక్తమాంసాలతో వ్యాపారం చేయడమే. మహిళల కంటనీరు పెట్టించే ఆదాయంతో ఎవరికీ మేలు జరగదు" అంటూ జగన్ 2017లో ఆదర్శాలు వల్లించారు.

– "మద్యం కాపురాల్లో చిచ్చు పెడుతోంది. మేం అధికారంలోకి వచ్చాక మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం" అంటూ 2019లో ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చారు.

– "మద్యంపై వచ్చే ఆదాయాన్ని ఒకేసారి పూర్తిగా తీసేయలేం. మళ్లీ ఎన్నికల నాటికి కేవలం స్టార్ హోటళ్లోనే దొరికేలా పరిమితం చేస్తాం" అంటూ 2019లో ఎన్నికల్లో గెలిచాక తొలి విలేకరుల సమావేశంలో మాట మెలిక తిప్పారు.

– "మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమ పథకాలకు వినియోగిస్తాం" అంటూ 2021లో ఆర్డినెన్స్ ద్వారా స్పష్టం చేశారు. మద్యం విషయంలో ముఖ్యమంత్రి నిబద్ధత ఎలాంటిదో ఈ మాటల మతలబులే చెబుతాయి. అధికారం అందేవరకు ఒకలాగ, అందాక ఒకలాగ మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తీరు వల్ల రాష్ట్రంలో మద్యం వినియోగం ఏమాత్రం తగ్గలేదు సరికదా, అంతకంతకు పెరుగుతూనే ఉందని గణాంకాలు స్పష్టంగా చెబుతున్నాయి.

– మద్యం అమ్మకాలే సర్కారుకు ఊతం

కేవలం మాటలే కాదు, చేతల్ని చూసినా మద్యం ద్వారా లభించే ఆదాయం మీద వైకాపా ప్రభుత్వం ఎంతగా ఆధారపడిందో స్పష్టమవుతుంది. ఎలాగంటే రాబోయే కొన్నేళ్లలో మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా హామీగా చూపించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజస్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు అప్పు చేయడమే ఇందుకు నిదర్శనం. దీన్ని బట్టి మద్యం విక్రయాలను తగ్గించడంలో కానీ, నిషేధం విషయంలో కానీ ముఖ్యమంత్రికి ఎలాంటి నిబద్ధత లేదని స్పష్టమవుతోంది. ఇంతేకాదు... మద్యం అమ్మకాల ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం భారీగా దోపిడీకి పాల్పడుతోందని చెప్పడానికి అసలు ఖరీదు, ఇతర ఖర్చులను చూస్తే అర్థం అవుతుంది. ఒక లెక్క ప్రకారం... రూ. 100 మద్యం అమ్మితే, ప్రభుత్వానికి 85 రూపాయల వరకు మిగులుతోంది. మద్యాన్ని తయారీదారుల నుంచి కొని, దుకాణాల్లో అమ్మి, నిర్వహణ, కమీషన్ లాంటి ఖర్చులన్నీ కలిపినా అయ్యేది రూ. 15 మాత్రమే. అంటే స్టేట్ ఎక్సైజ్ పన్ను, వ్యాట్, ఇతరాల రూపంలో ప్రభుత్వం మద్యం కొనుగోలుదారుల మీద దారుణమైన భారం మోపుతోందన్నమాట. ఏదైనా ఒక వస్తువు మీద పదో, ఇరవయ్యో శాతం లాభం వేసుకుని అమ్మితే అది వ్యాపారం అవుతుంది. కానీ 100 రూపాయల మద్యం అమ్ముతుంటే 85 రూపాయలు వస్తోందంటే దాన్ని దోపిడీ అనుకోవల్సిందే. మరి అలాంటప్పుడు "మహిళల కంటనీరు తెప్పించే మద్యం ద్వారా కలిగే సంక్షేమం అనర్థకారణం" అంటూ జగన్ పలికిన మాటలు ప్రజల్ని మభ్యపెట్టడానికి తప్ప మరెందుకూ కాదనే విషయం వేరే చెప్పక్కరలేదు. పైగా ఇదే విషయాన్ని జగన్ అసెంబ్లీలో వక్కాణించారు కూడా. ఎలాగంటే... "మద్యం ఆదాయాన్ని తగ్గించి సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవాలనే దుర్బుద్ధితోనే ప్రతిపక్షాలు విషప్రచారం చేస్తున్నాయి. మద్యం ద్వారా వచ్చే ఆదాయంతో అక్కచెల్లెమ్మలకు మంచి చేయడాన్ని వాళ్లు సహించలేక పోతున్నారు" అంటూ ఆయన 2022లో అసెంబ్లీలో చెప్పుకొచ్చారు. ఓ పక్క మహిళల కన్నీటికి కారణమంటూనే, మరో పక్క మహిళలకే ఖర్చు పెడతామనడం మెరమెచ్చు మాటల గారడీకి ప్రత్యక్ష ఉదాహరణ కాక మరేమిటి?

## ఎడిటోరియల్

**కుటుంబాలు ఛిన్నాభిన్నం...**

ఒకసారి తాగుడుకు బానిసైన యజమాని ఉన్న ఇంట్లో పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించండి... నాన్న రాత్రయ్యేసరికి తాగి ఇంటికి వస్తాడు... మత్తుగా, ముద్దగా ఏదేదో మాట్లాడుతుంటాడు.., ప్రవర్తన సాధారణంగా ఉండదు... పిల్లలు బిక్కుబిక్కుమంటూ కూర్చుంటారు... ఒకచో అమ్మానాన్న గట్టిగా దెబ్బలాడుకుంటారు... మితి మీరితే అమ్మని కొట్టడం కూడా కద్దు... ఒకటో రెండో దెబ్బలు పిల్లలకు కూడా పడతాయి... అన్నింటినీ మించి ఆ ఇంటి ఆదాయంలో సింహభాగం తాగుడుకు ఖర్చయిపోతుంది.. ఇంచుమించు ఇలాగే ఉండే కుటుంబాలలో అభివృద్ధి కానరాదు సరికదా, పరిస్థితి రానురాను దిగజారుతుంది. పిల్లలకు మానవ సంబంధాలపై నమ్మకం పోతుంది... ఇలాంటి వాతావరణంలో పెరిగిన పిల్లల్లో కూడా వ్యసనం తప్పు కాదనే భావన బలపడుతుంది... ఫలితంగా రాబోయే తరంపై విపరీత ప్రభావం పడుతుంది...

ఇదంతా ఒక ఎత్తు అయితే సమాజంలో తాగుడు వ్యసనం వల్ల నేర ప్రవృత్తి పెరిగిపోతుందనడానికి అనేక ఉదాహరణలు కనిపిస్తాయి. కుటుంబ హింస, ఆడవారిపై అత్యాచారాలు సర్వసాధారణం అయిపోయాయని ఆంధ్రప్రదేశ్ లో ఏ రోజు నేరాల జాబితాను తీసుకుని పరిశీలించినా తేటతెల్లమైపోతుంది. ఈ నేపథ్యంలో మద్యనిషేధం విధిస్తామంటూ ఓట్లు అడిగి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఆ మద్యం ద్వారా లభించే ఆదాయాన్నే సంక్షేమ పథకాలకు వాడడానికి ప్రభుత్వం సిద్ధం అయిపోవడం అత్యంత హేయమైన వ్యవహారమని సామాజిక విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఇంటి యజమాని తాగుడుకు బానిసైన పరిస్థితుల్లో ఆ కుంటుంబానికి అమ్మ ఒడి అని కానీ, ఆసరా అని కానీ ఎలాంటి పథకాలు అమలు చేసినా అవి వ్యర్థమే అవుతాయని ప్రతిపక్షాలే కాదు, సామాన్యులు సైతం ఆక్రోశిస్తున్నారు.

**వ్యసనం కోసం సవరణలు...**

మద్యం ఆదాయమే సంక్షేమ పథకాలకు ఆధారమని తాజాగా అసెంబ్లీ సాక్షిగా చెప్పకనే చెప్పిన ముఖ్యమంత్రి జగన్, అంతకు మునుపే అందుకు అనుగుణంగా చట్టాల్లో సవరణలు చేయడం గమనించాల్సిన అంశం. ఎలాగంటే... మద్యం డిపోలు, వాటిలోని నిల్వలు, వ్యాపారం, ఇతర చరాస్తులు, సరఫరాదారులతో కుదిరిన ఒప్పందాలు వీటన్నింటినీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్‌బీసీఎల్)కు రాష్ట్ర ప్రభుత్వం బదలాయించింది. మద్యం ఆదాయం ఎక్సైజ్ ద్వారా ఇప్పటివరకు ప్రభుత్వ ఖజానాకు చేరుతుండగా... ఇకపై ఆ ఆదాయం నేరుగా బేవరేజెస్ కార్పొరేషన్‌కే చేరేలా చట్టానికి సవరణ చేసింది. పైగా అమ్మ ఒడి, ఆసరా, చేయూత పథకాలకు కావలసిన నగదును ఈ కార్పొరేషనే సర్దుబాటు చేసేలా ఏర్పాట్లు చేశారు. ఇన్నిఏర్పాట్లు చేశాక మద్యం అమ్మకాలను ఏమాత్రం తగ్గకుండా జగన్ ప్రభుత్వం చూసుకుంటుందని ఎవరికైనా అర్థం అవుతుంది. అందుకనే ఇప్పుడు ఫోన్ చేస్తే చాలు మద్యాన్ని నేరుగా ఇంటికే తీసుకొచ్చి అందించే హోమ్ డెలివరీ వ్యవస్థ సమాతరంగా వేళ్లూనుకుపోయిందనేది అందరికీ తెలిసిన విషయమే. దుకాణాల్లో ప్రవేశపెట్టిన కొత్త కొత్త బ్రాండ్ల అమ్మకాలను కూడా ప్రభుత్వం లోపాయికారీగా ప్రోత్సహిస్తోందనడానికి ప్రత్యేకంగా ఉదాహరణలేవీ చూపించక్కర్లేదు. వీటిలో కొన్ని బాండ్లయితే దేశంలో కేవలం ఆంధ్రాలోనే దొరికేవి ఉన్నాయనే విషయం విస్మయం కలిగించే అంశం. ఈ బ్రాండ్ల పేరుతో కల్తీ మద్యాన్ని కూడా దుకాణదారులు, వ్యాపారులు యధేచ్ఛగా సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనికి తోడు ఎక్కడికక్కడ నాటు సారా తయారీ ఓ కుటుంబ పరిశ్రమలా మారిపోయిందనేది ఆంధ్రాలో వాస్తవిక పరిస్థితులపై ఏమాత్రం అవగాహన ఉన్నవారికైనా అర్థమవుతుంది. ఇలా ఒకవైపు అప్పుల కోసం, మరోవైపు ఓటుబ్యాంకు పథకాల కోసం, మరోవైపు ఆదాయం కోసం జగన్ ప్రభుత్వం మద్యం అమ్మకాలపైనే ప్రధానంగా ఆధారపడుతోందన్నది కఠోర వాస్తవం. ఈ వాస్తవాన్ని కప్పిపుచ్చుతూ ఎన్ని నయగారపు మాటలు చెప్పినా, అవన్నీ నయవంచక విధానాలకు నయా తార్కాణాలనేది జగమెరిగిన సత్యం!

# "మా పార్టీ గుర్తు గాజు గ్లాసు.. మాది జనసేన పార్టీ"

**నెల్లూరు (జనస్వరం) :** మతిభ్రమించిన వైసీపీ కోవూరు ప్రసన్నకు మా పార్టీ గుర్తేదో మర్చిపోయాడంట.. మా గాజు గ్లాసు గుర్తు మా దగ్గరే ఉంది కానీ మా నాయకుడు చెప్పులే మా దగ్గర లేవు ఎవరో ఎత్తేసారు అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ "మా పార్టీ గుర్తు గాజు గ్లాసు మాది జనసేన పార్టీ" ఇదే విషయాన్ని ఎన్నికల సభం ధృవీకరించింది. గత వారం రోజుల నుంచి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్రకి వస్తున్న విశేష జనాదరణ చూసి తట్టుకోలేక వైసీపీ నాయకులకు మతిభ్రమించినట్టుంది. పిల్లగాంగే మీ పెత్తందారుల అవినీతి అక్రమాలను బయటపెట్టి వారి ఆక్రమార్జనకు అడ్డు కట్టలు వేసింది. పెద్దాయన నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి అంటే ఎన్నో మంచి పనులు చేసి రాష్ట్ర వ్యాప్తంగా కీర్తి గడించారు, ఆ పెద్దాయన పరువు తీయడానికి ఈయన ఎమ్మెల్యే అయినట్టు ఉన్నాడు. ఆ ఇంటి పేరును కుటుంబానికి ఉన్న మర్యాదను అంతా మంట గలుపుతున్నాడు. ఈ మతిభ్రమించిన ప్రసన్న కోవూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అని మరచి ప్రతి గడపకి తిరిగి ఓట్లు అడుగుతున్నారు. సిగ్గుండాలి.. ఏం అభివృద్ధి సాధించాలని మీరు మళ్ళీ మా ప్రభుత్వం రావాలని

కోరుకుంటున్నారు. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు గాలికి వదిలి కనిగిరి రిజర్వాయరు వద్ద కృత్రిమంగా అడ్డుగా కట్ట గా నిలిచిన గ్రావెల్లు 40అడుగుల మేర తోవ్వేశారు రేపు వరదలు వస్తే 18 గ్రామాలు ముంపునకు గురై ప్రజల ప్రాణాపాయ పరిస్థితి ఉంది. ప్రజల ప్రాణ హాని ఉందని తెలిసినా చీమ కుట్టనట్టు ఉండే మీరు ఏ ఉద్దేశంతో ప్రజలను మరల మా ప్రభుత్వానికి అవకాసం ఇవ్వాలని ఎలా అడుగుతున్నారు. పెత్తందారులు దుర్మార్గాలకు బలవుతున్న ప్రజలు మరొక్కసారి మీకెందుకు అవకాశం ఇవ్వాలి. అవినీతిని ప్రశ్నించినందుకు మీ అనుచరులు జర్నలిస్టుల పైన దాడులు మర్చిపోలేదు. సొంత సంపాదన నుంచి కోట్ల రూపాయల కౌలు రైతుకి ఇస్తున్న మా ప్రజా ప్రతినిధి పవన్ కళ్యాణ్ ఎక్కడ, పేద బిక్కి పంటలు పండించుకుంటున్న స్థలాలను ఆక్రమంగా స్వాధీన పరుచుకుని అక్రమ గ్రావెల్ రవాణా చేసి దార్లు చేస్తున్న మీరు ఎక్కడ.. ఆయన గురించి మాట్లాడే స్థాయి కూడా మీకు లేదు. అక్కడికేదో కాపు కులాన్ని మొత్తం మీరుద్ధరించినట్లు మాట్లాడుతున్నారు. ముద్రగడ మీరు సమర్థించే ముందు ఆయన అడిగిన రిజర్వేషన్ ఎందుకు ఇవ్వలేదు. ఆయన గురించి ప్రస్తావించే ముందు మాకు గత ప్రభుత్వాలు ఇస్తానన్న ఐదు శాతం రిజర్వేషన్లు ఎందుకు ఎత్తివేశారు జవాబివ్వగలరా.. కాపు బిడ్డలకి విదేశీ విద్య రుణాలు ఎందుకు ఇప్పించలేకపోతున్నారు. కుల మతాలకతీతంగా అందరూ జగన్ని ఆరాధిస్తున్నారా..? ఎందుకు ముస్లిం షాది తోఫా ఎగ్గొట్టినందుకా, ఎస్సీ ఎస్టీ వాళ్లకి రుణాలు ఇప్పించలేనందుకా, గిరిజన స్థలాలను కొట్టేస్తున్నందుకా, వారిపై దాడి చేస్తున్నందుకా.. రైతు భరోసా కేంద్రం రైతులకు అండగా నిలవలేనందుకా.. దేవుడు దిగొచ్చినా కూడా మీ జగన్ పతనాన్ని ఆపలేడు, అభివృద్ధి జరగాలన్నా, ఈ అరాచకం ఆగాలన్నా, జనం బాగుండాలన్నా ఈ సారి వైసీపీకి చెమర గీతం పాడాల్సిందే "హల్లో వైసిపీ బై బై వైసిపి" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి, ఖలీల్, వర్షన్, సుమంత్, హేమ చంద్ర యాదవ్, షాజహాన్, మౌనిష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు బిల్లులతో కూడా మోసం చేసిన ఘనత వైసీపీదే

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 310వ రోజున 9వ డివిజన్ నవాబుపేట రామకృష్ణనగర్‌లో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్ళిన కేతంరెడ్డి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం దిశగా తమవంతు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఏ ఇంటికి వెళ్ళినా వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన కరెంటు బిల్లుల గురించి ప్రజలు నివేదిస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా కరెంటు బిల్లులతో కూడా మోసం చేస్తున్న ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఉచితాల పేరుతో ప్రజా ఆస్తులను తాకట్టు పెట్టి, రాష్ట్రంలో మౌళిక సదుపాయాల అభివృద్ధి అనేదే లేకుండా చేయడమే కాక, పన్నుల పేరుతో బిల్లుల పేరుతో అడ్డగోలు దోపిడీకి ఈ ప్రభుత్వం పాల్పడుతోందన్నారు. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా ఈ ప్రభుత్వాన్ని సాగనంపి పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా చేసుకుందామా అని ప్రజలందరూ వేచి చూస్తున్నారని, పవనన్న ప్రభుత్వంలో ఇలాంటి మోసాలకు తావే ఉండదని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో కాలువ పూడికతీతకు శ్రీకారం చుట్టిన నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు (జనస్వరం) :** జనసేనాని పవన్ కళ్యాణ్ బాటలోనే, ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, సంగం మండలం, అనసూయ నగర్ లో తన సొంత నిధులతో కాలవకు పూడిక తీతకు శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళితే సంఘం మండలం అనసూయ నగర్‌లో ఇళ్ల మధ్యన మురికి నీరు చేరి దుర్గంధ భరితంగా, దోమల ఆవాస కేంద్రంగా తయారై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించమని స్థానిక జనసేన నాయకులతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ స్థానిక ఎంపీడీవో నుంచి జిల్లా కలెక్టర్ వరకు అనేక వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. దీనిపై స్పందించిన శ్రీధర్ తన సొంత నిధులతో ఈ కాలువ పూడికతీతకు శ్రీకారం చుట్టి ఈ సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అట్టిపాటి కృష్ణ మోహన్, సీనయ్య, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నరసయ్య, సీనయ్య, భాస్కర్, సీను, సుబ్బయ్య, వెంకటేష్, రవి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల అధ్వాన్న పరిస్థితిపై నిరసన గళం

**చిత్తూరు (జనస్వరం) :** యాదమరి మండలంలోని జోడి చింతల నుంచి తమిళనాడు సరిహద్దు వరకు ఉన్న రోడ్ల దయనీయ పరిస్థితిపై జనసేన పార్టీ యాదమరి మండల అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి చిత్తూరు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. కుమార్ మాట్లాడుతూ యాదమరి మండలంలోని అంతర్రాష్ట్ర రహదారి నాలుగు సంవత్సరాలుగా చరిత్రలో ఎప్పుడు లేని విధంగా గుంతలమైయి ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. జనసేన పార్టీ వివిధ మాధ్యమాల ద్వారా అనేకసార్లు నిరసనలు ప్రదర్శించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకపోయిందన్నారు. ఇదే మార్గంలో స్థానిక ప్రజాప్రతినిధులు పలుమార్లు ప్రయాణం చేసి నప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారని కాబట్టి వారందరూ తమ తమ పదవులకు రాజీనామా చేసి తమతో పాటు ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ సమస్యను ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని, ఇందులో అన్ని వర్గాల ప్రజలను ప్రజాసంఘాలను భాగస్వామ్యులను చేసే బాధ్యత జనసేన పార్టీ తీసుకుంటుందని, ఈ సమస్య పరిష్కారమయ్యేంతవరకు జనసేన పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు, జనసేన పార్టీ యాదమరి మండల ప్రధాన కార్యదర్శులు వేముల పవన్, బి రవి కుమార్, కార్యదర్శులు రమేష్, చంద్ర, పవన్, సంయుక్త కార్యదర్శి పాండియన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాన్న బాల లోకేష్ రాయల్, వెంకటేష్, జనసైనికులు ఎం వెంకటేష్, ప్రభాకర్, బాలకృష్ణ, మాధవ తదితరులు పాల్గొన్నారు.

# నారీస్వరం

## దిగ్విజయంగా తొలి విడత
# వారాహి విజయ యాత్ర

- అడుగడుగునా జన నీరాజనం
- దారిపొడవునా స్వాగతం
- అశేష జన వాహిని
- అఖండ అభిమాన వాహిని
- సంకల్పం గొప్పదైతే సాధన సాధ్యమే

సమాజంలో, రాష్ట్రంలో మార్పు కోసం కంకణం కట్టుకొని జనం కోసం ఆశయంతో కదిలిన జనసేనాని వారాహి తొలి విడత యాత్ర ఉభయ గోదావరి జిల్లాల్లో దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. పార్టీ శ్రేణులను బలోపేతం చేస్తూ స్థానిక నియోజకవర్గ అన్ని రంగాలపై ప్రజాసమస్యలపై ప్రభుత్వానికి కదన రంగాన గాండీవం పట్టిన సవ్య సాచిలా ప్రశ్నలు సం ధిస్తూ, జనసేన పార్టీ విధి విధానాలను షణ్ముఖ వ్యూహం గురించి వివరిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకోవడంలో సఫలం అయ్యారు. అధికార పక్షం ఎన్ని డైవర్షన్ జిమ్మిక్కులు చేసినా, సినీ నటుడు కాబట్టి జనం వస్తున్నారనే వాదన తెర పైకి తెచ్చినా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, జనసేనాని పై ప్రజా నాయకుడిగా జనం ఏర్పరచుకున్న నమ్మకం స్పష్టంగా తెలుస్తుంది. జనవాణి ద్వారా సమస్యలు చెప్పుకోవడం ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో ప్రతీ సభకు హాజరు అవటం మార్పుకు సంకేతం. ఇక పట్టం కట్టిన ప్రజలకు బటన్ నొక్కి డబ్బులు పంచ టం ఒకటే ఈ ప్రభుత్వం చేస్తుంది తిప్పలు పడి అప్పులు తెచ్చి పంచేసాం ఇంకేమి చేయనక్కర లేదు అనే స్థితిలో ఉంది. ఎక్కడ చూసినా పవన్ కళ్యాణ్ అన్ని ప్రజా సమస్యలపై, ప్రభుత్వ పని తీరుని ప్రశ్నిస్తుంటే, ముఖ్యమంత్రిని ముక్కు సూటిగా విమర్శలు చేస్తుంటే ఎవరూ కాదని చెప్పట్లేదు తప్పు అని ఖండించట్లేదు పైగా పనికి మాలిన వ్యక్తిగత దూషణలు చేయటం తప్ప ఎప్పుడూ మగతనం, దమ్ము పదాలు వాడుతూ ఉంటారు అవే వీరికి కొడువ అని జనం ఆలోచించించే స్థాయికి వైసీపీ నాయకులు దిగజారి పోయారు. అడిగిన ప్రశ్నలకు సూటిగా జవాబు చెప్పగలిగే వాళ్లు లేరు అనేది స్పష్టం జవాబు చెప్పలేం కాబట్టి ఎదురు దాడి చేయాలి అన్నట్లు వుంది వారి తీరు. వారాహి విజయయాత్రలో జనసేనాని రోడ్ల దుస్థితి, అప్పుల్లో కూరుకుపోయిన ఆర్థిక వ్యవస్థ, నిరుద్యోగం, యువత సమస్యలు, అదుపుతప్పిన లా & ఆర్డర్, వైసీపీ గూండాగిరీ, రైతుల సమస్యలు, విద్య, వైద్య, వైద్య వ్యవస్థల దుస్థితి, కులాల మధ్య రాజేస్తున్న కుంపట్లు, ప్రభుత్వం తీసేసిన పథకాలు, దాని వలన ఇబ్బందులు పడుతున్న ప్రజా సమస్యలపై గళమెత్తారు. అభివృద్ధి జరగాలంటే, అరాచకం ఆగాలంటే ఈ ప్రభుత్వం మారాలి.. జనం బాగుండాలంటే జగన్ పోవాలి

"హల్లో ఏపీ – బై బై వైసీపీ"

– నారీస్వరం

## వైసీపీ విశిష్ట పాలనలో

# రాష్ట్ర పంటగా గంజాయి.. రాష్ట్ర ఆయుధంగా గొడ్డలి..

(మొదటిపేజీ తరువాయి)

వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. సంపద అందరిదీ. మనం కట్టే పన్నులతో ఇస్తున్న పథకాలకు ఎవరి సొంత పేర్లో పెట్టుకోవాల్సిన అవసరం లేకుండా చేస్తాం. తైవాన్ లాంటి చిన్నదేశంలో సెమీ కండక్టర్స్ విస్తృతంగా తయారవుతాయి. ప్రపంచానికి అక్కడి నుంచి వెళ్తాయి. రాష్ట్రంలో ఇంజినీరింగ్, టెక్నికల్ నైపుణ్యం ఉన్న యువతకు కొదవ లేదు. కచ్చితంగా కొత్త ఆలోచనతో వచ్చే వారికి తగిన ప్రోత్సాహకం ఉండేలా విధానం తయారు చేస్తాం.

**పాలకులను ప్రశ్నించకపోతే వ్యవస్థ కుళ్లిపోతుంది**

ప్రముఖ రైటర్ జీకే చెస్టర్టన్ చెప్పినట్లు ఇష్టానికి పాలకుడు వ్యవస్థను తన కోసం నడుపుతుంటే, దాన్ని ప్రజలు తెలికగా తీసుకుంటే చివరకు వ్యవస్థ లేకుండా పోతుంది అంటారు. రాష్ట్రంలోని పరిస్థితి చూస్తుంటే అలాగే అనిపిస్తుంది. ఓ అధికారపార్టీ శాసనమండలి సభ్యుడు ఓ దళితుడ్ని హత్య చేసి, బాడీని డోర్ డెలివరీ చేస్తే ప్రజల నుంచి స్పందన లేదు. ఓ 13 ఏళ్ల బాలుడు తన అక్కను వేధించిన వారిని ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి ఆ బాలుడిని తగులబెడితే ప్రజల నుంచి అడిగేవారు ఉండరు. మద్యపాన నిషేధం అని చెప్పి రూ.లక్ష కోట్లకు పైగా అమ్మకాలు జరిపితే ఎదురు తిరిగి ప్రశ్నించేవారు కనిపించరు. 2.32 లక్షల ఉద్యోగాలు అని చెప్పి నిలువునా మోసం చేసిన వ్యక్తి కనిపిస్తే నిలదీసేవారు లేరు. 30 వేల మంది ఆడబిడ్డలు కనిపించకుండా పోతే ఇదేంటని గొంతెత్తే ప్రజలు కరువే. ఇలా ఒకదాని తర్వాత ఒకటి వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేస్తుంటే ప్రజలు ఎదురు తిరగకపోతే వ్యవస్థలు నాశనం.. అవుతాయి. వీటిని జనసేన ప్రశ్నించింది. ప్రజల తరఫున గొంతెత్తాం. ప్రశ్నించాం. పోరాడాం. ప్రజల మద్దతు కావాలని కోరుతున్నాం.

**యువత కులాలను దాటి ఆలోచించాలి**

వైసీపీ పాలకులు కులాల మధ్య చిచ్చు రేపి చలి కాచుకోవాలని చూస్తున్నారు. నేను మొదటి నుంచి చెప్తున్నది అదే. యువత కులాలను దాటి ఆలోచించాలి. దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభావంతులు ఉన్నారు. తన చక్రాల కుర్చీ సాయంతోనే బ్లాక్ హోల్స్ గురించి విశ్వ రహస్యాలు గురించి చెప్పిన స్టీఫెన్ హ్యాకింగ్స్ తరహాలో దివ్యాంగులకు మనో నేత్రపు ప్రతిభ అద్భుతంగా ఉంటుంది.. వారిని గొప్పవారిగా తీర్చిదిద్దాలి. మనలో ఎంత ప్రతిభ ఉన్నా, దానికి సరైన దిశానిర్దేశం లేకుండా అది ముందుకు సాగదు. అలాగే మనలోని నైపుణ్యం బయటకు రావాలంటే పాలకుల విధానాలు గొప్పగా ఉండాలి. అప్పుడే రాష్ట్ర బాగుపడుతుంది.

**జగన్ కి క్లాస్ వార్ గురించి మాట్లాడే అర్హత లేదు**

తన జీవితమంతా పేద వర్గాల కోసమే గడిపిన నెల్లూరు జిల్లాకు చెందిన పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి అనే గొప్ప వ్యక్తి రెడ్డి అనే పదం తనకు వద్దని, అది కుల అహంకారానికి చిహ్నమని భావించి తన పేరును పుచ్చలపల్లి సుందరయ్యగా మార్చుకొని ప్రజా పోరాటాలు చేశారు. కనీసం తన పేరులోని ఆ చివరి పదాన్ని కూడా తొలగించుకోవడానికి ఇష్టపడని ఈ ముఖ్యమంత్రి క్లాస్ వార్ గురించి మాట్లాడుతుంటే నిజంగా నవ్వొస్తోంది. ఈయన ఏమైనా కొండపల్లి సీతారామయ్య లేక తరిమెల నాగిరెడ్డి అనుకుంటున్నారా..? సొంత తండ్రి చనిపోయినపుడు 122 మంది గుండె ఆగిపోయి చనిపోయారని, ప్రతి ఇంటికి వెళ్లి ఓదార్పు. యాత్ర చేసిన జగన్ రెడ్డి, ఇసుక కొరత వల్ల 32 మంది బతుకు సాగదని భావించి బలవన్మరణాలకు పాల్పడితే ఎందుకు ఓదార్పు యాత్ర చేయలేదు. వారి కుటుంబాలను పలకరించలేదు. అసలు క్లాస్ వార్ అనే పదం ఉచ్చరించడానికి కూడా ఈ సీఎంకు అర్హత లేదు.

నిజంగానే నేను ప్రసంగంలో ఊగిపోతాను.. ఆవేశపడతాను. ఎందుకంటే పేదోడి కష్టం నా కష్టం అనుకుంటాను. నిత్యం వేలాది మంది చెప్పే బతుకు కథలు నన్ను దహించి వేస్తాను. పాలకుల దాష్టీకాలు, వారు చేస్తున్న వికృత చేష్టలు నన్ను కుదురుగా ఉంచవు. ప్రజల కన్నీళ్లు నా కుటుంబం పెట్టి కన్నీళ్లుగా భావిస్తాను. అందుకే అన్యాయం జరిగిన వేదన నుంచి నా ఆవేశం వస్తుంది. ఈ వ్యవస్థలు పేదలను, బాధితులను ఎందుకు పట్టించుకవడం లేదు అన్న ఆలోచన నుంచి మాటలు వస్తాయి. నిత్యం నువ్వు రాజ్యం పెడుతున్న శోభకు బాధితుడివి అయితే నీ గుండె రగిలి, ఆ మంటల కాగడాల నుంచి అక్షరాలు పుడతాయి.

**ఆడబిడ్డల పుస్తెలు తెంపేస్తున్నాడు**

సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన జగన్ రెడ్డి తన పాలనలో మద్యం ఆదాయంలో రికార్డు కొట్టారు. రూ.లక్ష కోట్ల మద్యం ఆదాయం అర్జించడం సాధారణ విషయం కాదు. కల్తీ మద్యం అమ్ముతూ, ధరలను విపరీతంగా పెంచి మధ్య తరగతి, పేదలను దోచుకుంటున్నారు. రోజువారి కూలిలో సగం పైగా మద్యం కోసం వెచ్చించాల్సిన పరిస్థితి ఉంది. గతంలో రూ.70, రూ.80 ఉన్న మద్యం ధరలు ఒక్కసారిగా రూ.200, రూ.250లకు చేశారు. పోనీ నాణ్యమైన మద్యం అమ్ముతున్నారా అంటే అదీ లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమ్ముతున్న కల్తీ మద్యం అత్యంత హానికరం. లివర్, కిడ్నీ, బ్రాంకైటీస్ వంటి వ్యాధులకు మూలం అవుతోంది. దీన్ని తాగితే తక్కువ రోజుల్లోనే మరణం అంచులకు వెళ్తున్నారు. ఆడబిడ్డల పసుపుకుంకుమలతో జగన్ రెడ్డి వ్యాపారం చేస్తున్నాడు. పుస్తెలు తెంపిస్తున్నాడు. గౌడ సామాజిక వర్గానికి చెందిన వారి కడుపు కొట్టి, కల్లును నిషేధించి మరీ ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విషం బహిరంగంగా అమ్ముతున్నాడు. ప్రజల పొట్ట కొట్టి, మళ్లీ పథకాల రూపంలో మన డబ్బును మళ్లీ మనకే అందిస్తున్నారు. అదేదో వారి గొప్పతనంగా చెప్పుకుంటున్నారు. జనసేన మొదటి నుంచి సంపూర్ణ మద్య నిషేధం సాధ్యం కాదని చెబుతోంది. ఆడపడుచులు తమ ప్రాంతాల్లో మద్యం దుకాణం వద్దని చెబితే, కచ్చితంగా దాన్ని పరిగణనలోకి తీసుకొని ఆయా ప్రాంతాల్లో మద్య నిషేధం చేస్తాం. అలాగే జనసేన ప్రభుత్వంలో పాత ధరలకే మద్యం అమ్ముతాం. గీత సొసైటీలకు ప్రభుత్వం మద్యం దుకాణాల్లో తగిన వాటాను కల్పిస్తాం. దేశంలో 3,200 కులాలున్నాయి. రాష్ట్రంలో కీలకమైన 190 నామినేటెడ్ పోస్టులను ఒకే కులానికి కట్టబెట్టారు. రాష్ట్రంలో దళితుడు, బీసీ కులాలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్న అనేక కులాలున్నాయి. వారందరికీ సమాన అవకాశాలు రావాలని జనసేన పార్టీ భావిస్తోంది. మేం ఏ కులానికి వ్యతిరేకం కాదు. కానీ ఒకే కులానికి చెందిన వ్యక్తులతో కీలకమైన పదవులను నింపేయడం వల్ల సమతూల్యత దెబ్బతిని, కొత్త సమస్యలు వస్తాయి. దీన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి.

**నేను మీ వాడిని.. నాకు అన్ని సమస్యలు తెలుసు**

భీమవరం గురించి నాకేం తెలుసు అని కొందరు మాట్లాడుతున్నారు. ఇప్పటి వరకు ఏ నాయకులు వెళ్లని భీమవరం డంపింగ్ యార్డును స్వయంగా పరిశీలించాను. నాపై గెలిచిన నాయకులు ఆ సమస్యను ఇంతవరకు పరిష్కరించలేకపోయారు. భీమవరం 100 పడకల ఆస్పత్రికి నాబార్డు నుంచి రూ.10 కోట్లు విడుదల అయినా దాన్ని సరిగా వినియోగించుకోలేకపోయారు. జగనన్న ఇళ్ల కాలనీలకు 80 ఎకరాల స్థలం తీసుకొని, ప్రతి ఎకరాలోనూ రూ.20 లక్షలు మిగిలించుకున్నారు. రూ.1400 కోట్లతో గోదావరి పైపులైను పనులు చేస్తామని చెప్పే ఇప్పటికీ దానికి అతిగతి లేదు. భీమవరానికి పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రెండు పైవంతెనలు అవసరం. వాటిని కూడా నేటి పాలకులు పట్టించుకోలేదు. వైసీపీ పెద్దలకు నేను చెబుతున్నదొక్కటే. నేను అన్నిటికీ తెగించి రాజకీయాల్లోకి వచ్చాను. నిండా మునిగిన వాడికి చలి ఏంటి..? మీరు ఎన్ని కుట్రలు చేసినా, అదిలించినా, బెదిరించినా వెనక్కు తగ్గే వాడిని కాదు. ఏం మాట్లాడతారో, ఏ చేస్తారో చేసుకోండి. ఆక్వా పరిశ్రమ వల్ల రాష్ట్రానికి ఆదాయం వస్తోంది. అదేవిధంగా కాలుష్యం కూడా పెరుగుతోంది. కాలుష్యం తగ్గిస్తూ ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని నేను చాలా ఏళ్లుగా మాట్లాడుతున్నాను. దీనిపై గత ప్రభుత్వంతోను పోరాటం చేశాను. తుందురు ఆక్వా ఫుడ్ పార్క్ వల్ల చుట్టు పక్కల గ్రామాలు కాలుష్యంలో చిక్కుకున్నాయి. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న విషవాయువుల వల్ల ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. నాడు ప్రతిపక్ష నేతగా అక్వా ఫుడ్ పార్క్ బాధితులను పరామర్శించడానికి వచ్చిన జగన్... ప్రభుత్వం వచ్చాక ఫుట్పార్న్ బంగాళాఖాతంలో కలిపిస్తామని, బాధిత గ్రామాల ప్రజలపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు ఆ హామీలు నెరవేర్చలేదు. జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే బాధిత గ్రామాల ప్రజలపై పెట్టిన కేసులు ఎత్తివేస్తాం. ధాన్యం అమ్మకాల్లో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. తరుగు పేరుతో బస్తాకు 8 కేజీలు దోచేస్తున్నారు. దానిపై ప్రశ్నించినదానికి గ్రామ సచివాలయంకు వెళ్లిన 16 మంది రైతులపై కేసులు పెట్టారు. చిన్నపాటి వర్షానికి వీరవాసరం మండలం ముంపునకు గురవుతోంది. దీనిపై ధర్నా చేసినా జనసేన నాయకులు, స్థానికులపై కేసులు పెట్టారు. దళితులను బెదిరించారు. గరకపర్రులో పేదలకు నోటీసులు ఇవ్వకుండా.. ఇళ్లను కూల్చేశారు. ముఖ్యమంత్రి నిజంగా పేదల పక్షాన నిలబడే వ్యక్తే అయితే ఇలా నిర్దాక్షణంగా ఇళ్లను కూలుస్తారా? క్లాస్ వార్ పేరుతో పోస్టర్లు వేస్తే దానికి సమాధానంగా పోస్టర్ వేయాలని ప్రయత్నిస్తే మా జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి చినబాబు, ఇతర నాయకులపై కేసులు కట్టారు. తాడేరు వంతెన కోసం పాదయాత్ర చేసినా కేసులు పెట్టడం ఈ ప్రభుత్వానికే చెల్లింది.

**అందుకే ఫ్యాన్ క్లబ్ పెట్టలేదు**

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపిస్తారనే నమ్మకం ఉంది. రాష్ట్రం కోసం 25 ఏళ్లు కూలీగా పని చేయడానికి సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చాను. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన జెండా ఎగరాలి. జనసేన పార్టీ అసెంబ్లీలో సత్తా చాటాలి. బీసీలకు సంపూర్ణ రాజ్యాధికారం రావాలి. దళితులు పది మందికి ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా మారాలి. అగ్రకుల పేదలకు పెట్టుబడి సాయం అందాలి. యువతలో దాగి ఉన్న ప్రతిభాపాటవాలు బయటకు రావాలి. వైసీపీలా ఒక్క సామాజికవర్గం కోసం కాదు సమస్త మానవజాతి కోసం జనసేన పనిచేస్తుంది. సామాజికవర్గాల వారిగా, హీరోలా అభిమానుల వారిగా యువతను విడదీయడం ఇష్టముండదు. అందుకే నేనెప్పుడు పవన్ కళ్యాణ్ ఫ్యాన్ క్లబ్ అని పెట్టలేదు. నాకు జనం కావాలి... అందుకే నా పార్టీకి జనసేన అని పెట్టాను, ఒక్క పదేళ్లు కులవైషమ్యాలను వదిలేద్దాం. రాష్ట్ర అభివృద్ధి కోసంపాటుపడదాం.

**మిస్టర్ జగన్ ... నీ పర్సనల్ లైఫ్ చాలా డీటెల్డ్‌గా తెలుసు**

జనసేన పార్టీ ప్రభుత్వ పాలసీల మీద మాట్లాడితే ఈ ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి ఒకటి చెబుతున్నా... నేను ఎక్కడో లండన్ లో పెరగలేదు. న్యూయార్క్ లో చదువుకోలేదు. మీలాగా హైదరాబాద్ లో పెరిగాను. హైదరాబాద్ లో మీరు ఏం ఏం చేశారో నాకు బాగా తెలుసు. మిస్టర్ జగన్మోహన్ రెడ్డి నీ పర్సనల్ జీవితం, నీ మంత్రుల వ్యక్తిగత జీవితాలు చాలా డీటెల్డ్ గా తెలుసు. మీ బాగోతాలు బయటపెట్టలేక కాదు సంస్కారం అడొచ్చి ఆగుతున్నా. నీకు డౌట్ ఉంటే మీ మనిషిని పంపించు. నేను చెప్పే మాటలకు చెవుల నుంచి రక్తాలు వస్తాయి. మీకు ఎవడైతే వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడండి. అని చిల్లర సలహాలు ఇస్తున్నాడో వాళ్లకు ఒకటే చెబుతున్నాను... ఇలాంటి కథలు చిన్నప్పుడే చదివేశాను. మీరు ఎంత చిల్లరగా మాట్లాడినా ఫరక్ పడదు. జగన్ గుర్తు పెట్టుకో ఫ్యాక్షన్ బ్యాగ్రౌండ్, క్రిమినల్ బ్యాగ్రౌండ్ ఉన్నాయని ఎగిరిపడుతున్నారేమో.... విప్లవాన్ని స్ఫూర్తిగా తీసుకొని వచ్చిన వ్యక్తిని నేను. పోరాటం చాలా గట్టిగా ఉంటుంది. ఇంకో సారి చిల్లరగా మాట్లాడితే ఎలా ఎదుర్కోవాలో బాగా తెలుసు.

**గంజాయి సాగుపై కేంద్ర హోంశాఖ వద్ద రిపోర్టు ఉంది**

ఇటీవల ప్రధాన మంత్రి విశాఖపట్నం వచ్చినప్పుడు నన్ను పిలిచారు. నేను మర్యాదపూర్వకంగా వెళ్లి కలిశాను. ఆ సందర్భంగా వైసీపీ అరాచక పాలనపై 32 పేజీల రిపోర్టు ఇద్దాం అనుకున్నాను. కానీ ఎందుకో ఇవ్వాలి అనిపించలేదు. నా నేల కోసం నేను పోరాటం చేయాలి అనుకుని ప్రధాన మంత్రికి ఫిర్యాదు చేయలేదు. రాష్ట్రంలో గంజాయి సాగుపై, కాకినాడ క్రిమినల్స్ పై కేంద్ర సోంశాఖ దగ్గర డీటెల్డ్ రిపోర్టు ఉంది. జనసేన ప్రభుత్వం వచ్చిన రోజున గుర్తుపెట్టుకోండి గంజాయి రాకెట్ లో ఎవరెవరికి సంబంధం ఉందో వారందరి బండారం బయట పెడతాం.

**భగవంతుడి సొమ్ముతో ఆటలొద్దు. తరాలు లేచిపోతాయి**

టీటీడీ శ్రీవాణి ట్రస్టు గురించి అకారణంగా మాట్లాడుతున్నానని కొంతమంది పెద్దలు అంటున్నారు. మాకున్న సమాచారం ప్రకారం రూ.10 కట్టించుకొని రూ.500 కే బిల్లు ఇస్తున్నారు. ట్రస్టు ద్వారా వచ్చిన డబ్బులతో ఆలయాలు నిర్మిస్తున్నామని చెబుతున్నారు. ఆలయాలు నిర్మించే కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు? ఆలయాలు నిర్మిస్తున్న మూడు కాంట్రాక్ట్ కంపెనీలు ఎవరివి? ఇందులో వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డికి సంబంధించిన కంపెనీ ఉందా? లేదా చెప్పాలి. భగవంతుడి సొమ్మును దుర్వినియోగం చేస్తే తరాలు నాశనం అయిపోతాయి గుర్తించుకోండి" అని హెచ్చరించారు.

**ముందు మీ నోటికి సైలెన్సర్లు బిగించండి**

భీమవరంలో ఒక నాయకుడు తన ఇంటి చుట్టూ జనసైనికులు సైలెన్సర్లు లేని బైకులతో తిరిగి వేధిస్తున్నారని బాధపడుతున్నాడు. ఇలాంటి పనులు నేను కూడా హర్షించను. 2014 నుంచి 2023 వరకు చూడండి.. బైకుల సైలెన్సర్ల సౌండ్ బాగా తగ్గింది. జనసైనికులు చాలా క్రమశిక్షణగా ఉంటున్నారు. ముందు మీరు మీ నోటికి సైలెన్సర్ బిగించుకుంటే... ఆటోమెటిక్ గా జనసైనికులు బైకులకు సైలెన్సర్లు బిగించుకుంటారు. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని నోటికి అడ్డు అదుపు లేకుండా మాట్లాడతారు, ఇష్టానుసారం బూతులు తిడతారు. అడ్డగోలుగా మాట్లాడే వైసీపీ నాయకులకు ఇది నా విన్నపం అనుకోండి. ఇంకేదైనా అనుకోండి ముందు మీ నోటికి సైలెన్సర్లు బిగించుకోండి. తరువాత జనసైనికుల బైక్ సైలెన్సర్లు గురించి మాట్లాడండి.

**రాష్ట్రానికి అప్పుంటే నాకేంటి సంబంధం అనుకోకండి**

రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. రాష్ట్రానికి అప్పు ఉంటే నాకేంటి సంబంధం అనుకోకండి. అప్పులు భారీగా పెరిగిపోవడం వల్ల... రాష్ట్రానికి వచ్చే ఆదాయం సగం వడ్డీలు కట్టడానికే సరిపోతుంది. దీంతో అభివృద్ధి కార్యక్రమాలు కంటపడుతున్నాయి. రాష్ట్ర ఖజానాలో నిదులు లేక భీమవరంలో రెండు ఫ్లైఓవర్లు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ రావడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావడం లేదు. సీపీఎస్ రద్దు హామీ అటకెక్కించారు. రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. అప్పులు చేసి అభివృద్ధి అనుకుంటే మన జీవితాలు ఎప్పటికీ మారవు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే పారిశ్రామికవేత్తలు రావాలి... పరిశ్రమలు స్థాపించాలి. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలి. ఇవ్వన్ని జరగాలి అంటే ప్రతి గ్రామంలో బలమైన నాయకత్వం ముందుకు రావాలి,

**విద్యా, వైద్యం, ఉపాధికి పెద్ద పీట వేస్తాం.**

జనసేన పార్టీ అధికారంలోకి వస్తే విద్యా, వైద్యం, ఉపాధికి పెద్దపీట వేస్తాం. వైసీపీ అమలు చేస్తున్న అమ్మఒడి పథకం కొత్త పథకం కాదు. రాజ్యాంగం మనకి కల్పించిన హక్కు. కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన విద్యను అందిస్తాం. ప్రభుత్వ స్కూల్స్, కళాశాలను బలోపేతం చేసి, విజ్ఞానం కలిగిన టీచింగ్ స్టాఫ్ ను నియమిస్తాం. ఆరోగ్యశ్రీకి మించి పథకం తీసుకొస్తాం. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల హెల్త్ ఇన్సురెన్స్ చేయిస్తాం. దీనికి ప్రీమియం ప్రభుత్వం కట్టేలా ఆలోచన చేస్తున్నాం. అలాగే ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల బీమా చేయిస్తాం. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యే ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అన్నారు.

# బీసీలంతా ఏకమై జనసేనను అధికారంలోకి తేవాలి

**పోతిన మహేష్**

**విజయవాడ (జనస్వరం) :** చిట్టినగర్ కామాక్షి విశ్వ బ్రాహ్మణ కళ్యాణ మండపంలో పశ్చిమ నియోజక వర్గ బీసీ సామాజిక వర్గాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం పశ్చిమ నియోజకవర్గ యువ బీసీ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన. వెంకట మహేష్ హాజరైనారు. ఈ కార్యక్రమానికి 20 కు పైగా బీసీ సామాజిక వర్గాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తూ అధికారానికి దూరం చేస్తున్నారని, సీఎం జగన్ బీసీలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి బీసీలపై సవతి ప్రేమ చూపిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 16800 మంది బీసీలను ప్రజా ప్రతినిధులు కానివ్వకుండా దెబ్బ కొట్టారని, బీసీ సబ్ ప్లాన్ నిధులను బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం ఒక్క పైసా కూడా వినియోగించ లేదని, బిసి కార్పొరేషన్లు వలన ఉపయోగం లేదని, చేతి వృత్తి పనులు చేసుకునే వారికి ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని, కమ్యూనిటీ హాల్స్ కోసం ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న కనీసం పరిశీలించలేదని ఒక్క సామాజిక వర్గానికి కూడా కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం స్థలం కేటాయించలేదని, వైసిపి ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసి బీసీలను మోసం చేసిందని అటువంటి వైసిపి పార్టీకి రాబోయే ఎన్నికల్లో బీసీలు బుద్ధి చెప్పాలని, సమాజంలో మార్పు కోసం బలంగా కృషి చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలంతా ఒక్క తాటిపైకి అండగా నిలబడతామని, అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో పోతిన మహేష్‌కు బిసి సామాజిక వర్గాల మద్దతుతో పాటు అన్ని వర్గాల మద్దతు కూడగట్టి పశ్చిమ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పోతిన మహేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించి తీరుతామన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం పవన్ కళ్యాణ్ నిత్యం కృషి చేస్తున్నారని బీసీలకు అండగా నిలబడతారని బీసీ సమస్యలపై బలమైన గొంతుక వినిపిస్తున్నారని, చేనేతలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నది కేవలం పవన్ కళ్యాణ్ మాత్రమే అని, బీసీలంతా ఒక్క తాటిపైకి వచ్చి జనసేన పార్టీకి పవన్ కళ్యాణ్‌కి అండగా నిలబడి జనసేనను అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ ప్రతినిధుల తీర్మానం మేరకు అతి తొందరలోనే బీసీ సభ ఏర్పాటు చేస్తామన్నారు.

## జనసేనపార్టీని బలోపేతం కోసం కృషి చేయండి

**గాదె వెంకటేశ్వర రావు పిలుపు**

**గుంటూరు (జనస్వరం) :** రాజుపాలెం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులుగా నియామతులైన పసుపులేటి వెంకటస్వామి, అంచుల అనేష్, గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వర రావు వారికి నియామక పత్రాలు అందజేసి మండలంలో ప్రతి ఒక్కరిని సమన్వయ పరుచుకుంటూ జనసేనపార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్, కార్యదర్సులు బిత్ర గుంట సాంబశివరావు, తమ్మిశెట్టి మహేష్, కంభంపాటి వరప్రసాద్, సంయుక్త కార్యదర్సులు పసుపులేటి ఓబయ్య,గలభ నాగేశ్వరావు,కొడమోడు గ్రామ పార్టీ అధ్యక్షులు దూదేకుల శ్రీను భాషా, రాజుపాలెం మండలం నాయకులు తోట నాగేశ్వరావు, అంకళ్ల డేవిడ్, తోటకూర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ జనసైనికులతో ఆత్మీయ సమావేశం

**పటాన్ చెరువు (జనస్వరం) :** ఇస్నాపూర్ జనసైనికులతో ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశం తదనంతరం ఇంచార్జ్ రాజేష్ యడమ సమక్షంలో పార్టీలోకి చేరికలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పటాన్ చెరువు నియోజకవర్గంలో పార్టీని ప్రజల వద్దకు బలంగా తీసుకువెళ్లడం దిశా నిర్దేశం చేశారు. జనసేనపార్టీ కోసం మరింత కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ సిద్దాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ జెండా ఎగురవేసే విధంగా ప్రజల్లో కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు భారీగా పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో రామకోటి రాసుకో ముద్రగడ పద్మనాభం

**సర్వేపల్లి (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బే పల్లి సురేష్ నాయుడు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో రామ కోటి రాసుకోవాల్సిన ముద్రగడ పద్మనాభం జనసేన అధి నేత పవన్ కళ్యాణ్‌కి లేఖలు రాయడం మీకు అంత మంచి ది కాదన్నారు. తునిలో 12 లక్షల మంది కాపులు మీకు మద్దతుగా నిలబడితే మీరు కాపులకు చేసింది ఏంది?. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీఎం జగన్ ప్రతి సంవత్సరం రూ.2000 కోట్ల నిధులు కాపు కార్పొరేషన్ కి కేటాయిస్తామని చెప్పారు. మరి ఇప్పటివరకు దానికి స్వేత పత్రం విడుదల చేసింది లేదని, మరి ఆ రోజు ఎందుకు మీరు లేఖ రాయలేదు. కాపు రిజర్వేషన్ గురించి ఎక్కడా కూడా ఇప్పటివరకు ప్రస్తావన జరగలేదు. దాని గురించి ఎందుకు మీరు లేఖ రాయలేదు. వైసీపీ వాళ్లు మాట్లాడితే వేదాంతలు, మా అధినేత మాట్లాడితే బూతులా, ఆడపడుచులపై, వీర మహిళలపై ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనే వైసిపి ఎమ్మెల్యే కించపరిచే విధంగా మాట్లాడి ఎన్నో ఇబ్బందులు పెడితే, మరి ఆరోజు ఎందుకు మీరు లేఖ రాయలేదు. ఇంకా చాలించు ముద్రగడ గారు మీ ముసుగు రాజకీయం, మీరు మీ స్వలాభం కోసం, మీరు ఏదైతే తునిలో ఉప్మా పెట్టిచ్చాడు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఉద్యమంలో అని చెప్పారు. ఆ ఉప్మాకి అయిన ఖర్చులో భాగంగా మేము కూడా సర్వేపల్లి నియోజకవర్గం నుంచి ఒక్కొక్కరు పది రూపాయల లెక్కన మీకు పోస్ట్ ద్వారా పం పిస్తున్న స్వీకరించండి. అంటే ఎప్పుడు కూడా ముసుగేసు కుని రాజకీయాలు చేయబాకండి, నీతి నిజాయితీగా ఇక నైనా సరే ఇంత వయసు వచ్చింది కళ్ళు తెరిచి కాపులకి మీరేం చేశారు. ప్రభుత్వం ఏం చేసింది మరి ఎందుకు చేయలేకపోయింది అనేటువంటి విషయాల మీద మాత్రమే మాట్లాడండి. అంతేగాని పవన్ కళ్యాణ్‌కి లేఖలు రాయడం మీద ఉన్న శ్రద్ధ బూతులు మాట్లాడే మంత్రులకు ఎందుకు రాయలేదయ్యా, ఎమ్మెల్యేలకు ఎందుకు రాయలేదయ్యా అంటే అవి మీకు బూతులుగా వినిపించడం లేదా ఇకనైనా చాలించండి. కృష్ణా రామా అనుకుంటూ ప్రశాంతంగా ఉండండి అంతేకానీ బురదజల్లే పనులు చేయబాకండి. ప్రశాంత్ కిషోర్, వైయస్ జగన్ లాంటి వాళ్ళ ఎలా చెప్తే అలా ఆడే పరిస్థితిలో ఉన్నట్టున్నారు. మీ ఆటలు ఇంకా సాగవు. జగన్ ఊబిలో చిక్కుకొన్న మీరు చివరకు కాపు ద్రోహిగా నిలవకండి. జనసేన సీనియర్ నాయకులు పినిశెట్టి మల్లికార్జున్, రహీం, ఖాజా, శ్రీహరి, మస్తానయ్య, వాసు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యచరణ కోసం పిలుపునిచ్చిన వబ్బిన శ్రీకాంత్

**పెందుర్తి (జనస్వరం) :** 88వ వార్డ్, జనసేన పార్టీ బలోపేతం దిశగా, భవిష్యత్ కార్యచరణ కోసం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులతో దువ్వాడ జనసేన పార్టీ కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేశారు. వార్డులో ప్రతి గ్రామంలో కొత్త ఓటర్లు నమోదు ప్రక్రియ, తొలగించబడిన ఓటర్లు పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టాలని కోరారు. రాబోయే రోజుల్లో 88వ వార్డులో విస్తృత స్థాయిలో జనసేన పార్టీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. వార్డ్‌లో గల గ్రామాల ప్రజ సమస్యల పరిష్కార దిశగా వార్డ్ కంప్లైంట్ సెల్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వబ్బిన జనార్దన శ్రీకాంత్, తను బుద్ధి రామారావు, సిరస పిల్ల అప్పారావు, చిన్నారావు, మురళి, రాజు, ప్రసాద్, గోపి, అభి, భాను, సర్వ సిద్ధిరాజు, తేజ, గౌతమ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల నోట "హలో ఏపీ బై బై వైసీపీ"

**నెల్లూరు (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయ కులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 311వ రోజున 9వ డివిజన్ నవాబుపేట రామకృష్ణనగర్‌లో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్ళిన కేతంరెడ్డి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్య ల పరిష్కారం దిశగా తమ వంతు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వారాహి విజయ యాత్రలో పవన్ కళ్యాణ్ ఇచ్చిన హలో ఏపీ బై బై వైసీపీ నినాదం రాష్ట్రవ్యాప్తంగా మారు మోగుతోందని, వైసీపీ ప్రభుత్వ అడ్డగోలు విధానాలతో ఊపిరాడక విసిగి వేసారి పోయిన ప్రజలందరికీ ఆ నినాదం ప్రాణవాయువులా పనిచేస్తోంద న్నారు. తాము నియోజకవర్గంలో ఏ ఇంటికి వెళ్ళినా ప్రజలందరూ అపూర్వం గా ఆదరిస్తున్నారని, పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో గెలిచేది తామేనని, ఇందులో ఎటువంటి సం దేహాలు లేవన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కనీస అభివృద్ధి కూడా లేని నెల్లూరు నగరాన్ని పవనన్న ప్రభుత్వంలో సమగ్ర అభివృద్ధి చేస్తామని కేతంరెడ్డి తెలి పారు. స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేనపార్టీలోకి భారీ చేరికలు

**దూసుకుపోతున్న లోకం మాధవి**

**నెల్లిమర్ల (జనస్వరం) :** నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఆదివారం వైసిపి, టిడిపిలు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు జనసేన నాయకురాలు లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన సుమారు 200 మంది గ్రామ ప్రజలకు లోకం మాధవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన ప్రజలు మాట్లాడుతూ 25 ఏళ్ల నుండి ఆ రెండు పార్టీలకు కొమ్ముకాస్తున్న తమని కేవలం వారి స్వార్థ ప్రయోజనాలకే వాడుకొని గాలికి వదిలేశారని, ఎన్నికల సమయంలో గ్రామాన్ని అభివృద్ధి బాటలో పెడతారన్న నాయకుల మాటలు నమ్మి వారికి అండగా నిలబడితే ఎన్నికల తర్వాత అదే నాయకులు వారికి మొండి చేయి చూపించారని అప్పన పేట ప్రజలు వాపోయారు. జనసేనపార్టీలోకి చేరడానికి ముఖ్య కారణం ఆ పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం, తమ పిల్లలకి 25 ఏళ్ల బంగారు భవిష్యత్తు కల్పిస్తారనే నమ్మకం అలాగే స్థానికంగా ఉన్నటువంటి లోకం మాధవి నాయకత్వం, ఆవిడ నియోజకవర్గంలో పేద ప్రజలకి చేసే సేవా కార్యక్రమాలు, ఆపదలో ఉన్న సామాన్యుడికి ఆవిడ చూపించేటటువంటి చొరవ, చదువుకున్న మహిళగా ఒక విద్యావేత్తగా సామాన్యుడి బాధలు అర్థం చేసుకునే ఒక సాటి మహిళా గుణం చూసి ఎంతో ఆకర్షితులై జనసేన పార్టీలోకి చేరడం జరిగిందని, గ్రామ ప్రజలు తెలిపారు. అప్పన్నపేట గ్రామంలో 25 ఏళ్లగా సరైనటువంటి పారిశుధ్యం లేదని అలాగే తాగునీటి సమస్య తమని ఎంతో వేధిస్తుందని. ఇటువంటి సమస్యల నుండి గట్టెక్కాలంటే కేవలం జనసేన పార్టీ వల్లనే సాధ్య పడుతుందని, రాష్ట్రంలో చిత్తశుద్ధి కలిగిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది పవన్ కళ్యాణ్ అని, ఒక మహిళగా రాజకీయాల్లోకి ముందుకు వచ్చిన లోకం మాధవి మాలో ఈ ధైర్యాన్ని నింపినందుకే జనసేనలో చేరామని భవిష్యత్తులో జనసేన పార్టీ బలోపేతానికి గెలుపునకు అన్ని విధాల తమ గ్రామ ప్రజలు కృషి చేస్తారని తెలియజేశారు. లోక మాధవి మాట్లాడుతూ అప్పన్నపేట గ్రామస్తులు జనసేన పార్టీలోకి చేరడం ఎంతో శుభ పరిణామం అని ఇదే గెలుపునకు మొదటి అడుగుగా భావిస్తున్నామని తెలిపారు, ఇకనుండి మీరందరూ జనసేన పార్టీ కుటుంబంలో భాగం అని మాధవి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలైన యర్ర రాము, వనం అడివులు, వనం అప్పన్న, వనం నారాయణ, వనము నర్సయ్య, భోగాపురం మండల అధ్యక్షుడు వందనాల రమణ రమణ భోగాపురం సీనియర్ నాయకులు పల్లా రాంబాబు పల్లంట్ల జగదీష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డెంకాడ మండలం జొన్నడ గ్రామంలో జనసేన పార్టీ తరపున నిర్వహించినటువంటి మెగా ఉచిత వైద్యం బ్లడ్ డొనేషన్ క్యాంపు సందర్శించి అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని తదనంతరం ఆ గ్రామంలో నాయకులు అయిన సారిక అప్పారావు, రాధాని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ప్రజాధనంతో ఎన్నికల ప్రచారమా..?

**విజయనగరం (జనస్వరం) :** జగన్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని జనసేన రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు అన్నారు. ఆయన మాట్లాడుతూ కేవలం అమ్మ ఒడి పథకం బటన్ నొక్కడం కోసం సుమారు 2 నుంచి 3 కోట్లు ప్రజా ధనాన్ని ఖర్చు పెడుతూ కురుపాం నియోజవర్గాన్ని ఎంచుకోవడం హాస్యాస్పదమన్నారు. ఈ డబ్బుతో కొన్ని గ్రామాలకు తాగునీరు అందించొచ్చు, గిరిజన వసతుల్లో మౌలిక సదుపాయాలు కల్పించవచ్చని తెలిపారు. అసలేం ప్రగతి సాధించారని పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గంలోకి వస్తున్నారు? గిరిజన ప్రాంత అభివృద్ధికి ఏం చేసారో స్పష్టత లేదున్నారు. పూర్ణపాడు లాభేసు వంతెన నిర్మాణం ఎందుకు పూర్తి చెయ్యలేకపోయారో చెప్పాలన్నారు. విద్య,వైద్యం, వ్యవసాయం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై వెనుకబడిన కురుపాం నియోజకవర్గానికి ఈ నాలుగేళ్లలో ఏం చేసారో చెప్పాలని జగన్ కు ప్రశ్నల వర్షం గుప్పించారు.

## స్పీడ్ బ్రేకర్స్, డేంజర్ జోన్ బోర్డ్స్ ఏర్పాటు చేయండి

**విజయనగరం (జనస్వరం) :** యాక్సిడెంట్లకు అడ్డగా మారిన దాసన్నపేట ఎర్ర చెరువు జంక్షన్, విజయనగరం నియోజకవర్గంలో కల దాసిన పేట ఎర్ర చెరువు జంక్షన్ వద్ద తరచూ వాహనాలు యాక్సిడెంట్లకు గురై ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని, తక్షణమే ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్స్,డేంజర్ జోన్ బోర్డును, సైన్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారిని కోరారు. ఈ విషయమై మంగళవారం ఉదయం జనసేన పార్టీ యువ నాయకులు హుస్సేన్ ఖాన్, చక్రవర్తి మున్సిపల్ కమిషనర్‌కు సమస్యను వివరించి వెంటనే పరిష్కార దిశగా డేంజర్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జనసైనికులు సురేష్, రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రోద్బలంతో మానసికంగా హింసిస్తున్నారు
### వినుతా కోట ఆవేదన

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వినుతా కోటా భర్త, జనసేన పార్టీ నాయకులు కోటా చంద్రబాబుకి బెయిల్ రానివ్వకుండా చేయడానికి స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో పోలీస్ కస్టడీ పేరుతో శ్రీకాళహస్తి సబ్ జైలు నుండి ఏర్పేడు పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు. వందల మంది జనసైనికులు శ్రీకాళహస్తి సబ్ జైలు నుండి పోలీస్ వాహనాన్ని అనుస రిస్తూ ఏర్పేడు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు. కస్టడీ అనంతరం ఏర్పేడు పోలీస్ స్టేషన్ నుండి శ్రీకాళహస్తి కోర్టు జడ్జి ముందు హాజరు పరిచి తిరిగి శ్రీకాళహస్తి సబ్ జైల్ నందు కోటా చంద్రబాబుని హాజరు పరిచారు. బెయిల్‌కు కాలయా పన కోసమే స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో అక్రమ కేసు పెట్టి మానసికంగా హింసించేందుకు ఈ విధమైన చర్యలు పోలీసులు చేస్తున్నారని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వినుత కోటా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ విభాగం లాయర్లు లీగల్ సెల్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు అమర్ నారా యణ, చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షురాలు కంచి శ్యామల, లీగల్ సెల్ టీం మంజు నాథ, శ్రీహరి, జయచంద్ర, విజయ భాస్కర్ పోలీస్ స్టేషన్ నందు కస్టడీ ముగిసే వరకు కోటా చంద్రబాబుకు అండగా నిలబడ్డారు.

## భయపెట్టి బయలుదేరించినా, వచ్చిన జనం వెరీ లెస్

**పార్వతీపురం (జనస్వరం) :** సభకు జనాదరణ లేకపోవడంతో ఆక్కసుతో, సభలో స్కూల్ పిల్లలు ఉన్నారన్న ఇంకిత జ్ఞానం కూడా లేకుండా మతిభ్రమించిన కోతిలా జగన్ పెళ్లిళ్లు, పెళ్ళాల గురించి మాట్లాడుతున్నారని జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు అన్నారు. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రభుత్వ విధానాలు, వైసిపి ప్రజా వ్యతిరేక చర్యలు గురించి ప్రశ్నిస్తుంటే దానికి సమాధానం లేక వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. సభకు వచ్చిన కొద్దిపాటి జనం కూడా సీఎం జగన్‌ని ముఖ్యమంత్రిగా చివరి చూపు చూడ్డానికి వచ్చారు తప్ప జగన్ మీద అభిమానంతో కాదు. కురుపాం బస్టాండ్ ఎలా అయితే ఎవరికి ఉపయోగం లేకుండా ఉందో రానున్న ఎన్నికల్లో వైసిపి కూడా ఎందుకూ పనికిరాకుండా పోతుందన్నారు. పవన్ కళ్యాణ్‌కి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి జగన్ ఓ సైకోలా ప్రవర్తించడం ఆపకపోతే, ప్రజలే చీపుర్లు తిరగేసి మరీ జగన్ని వైసిపి పార్టీని తన్ని తరిమేస్తారన్నారు.

# బెయిల్‌పై విడుదలైన జనసేన నాయకుడు కోటా చంద్రబాబు

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా భర్త కోటా చంద్ర బాబుని చిందేపల్లి గ్రామ రోడ్డు కోసం పోరాటం చేస్తున్నప్పుడు అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపడంతో 13 రోజులు జైల్లో ఉన్న చంద్ర బాబుకు బెయిలు మంజూరు కావడంతో శ్రీకాళహస్తి సబ్ జైలు నుండి విడుదలయ్యారు. శ్రీకాళహస్తి సబ్ జైలు వద్దకు వందల సంఖ్యలో నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, చిందేపల్లి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలకడానికి చేరుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ప్రోద్భలంతో జనసేన నాయకులు చంద్రబాబు విడుదల అవుతున్నారని తెలిసి రాత్రికి రాత్రి పోలీస్ యాక్ట్ 30 ఉందని జైలు వద్దకు చేరుకున్న జనసైనికులపై ఇష్టానుసారం పోలీస్ లు లాఠీ ఛార్జ్ చేశారు. పట్టణంలోని జనసైనికులను రానివ్వకుండా పోలీసుల పహారా కాసి ఎక్కడిక్కడ కార్యకర్తలను అడ్డుకున్నారు. ప్రజల కోసం పోరాడి జైలు నుండి విడుదలైన కోటా చంద్రబాబుకి వందల సంఖ్యలో జనసైనికులు, నాయకులు, చిందేపల్లి గ్రామ ప్రజలు క్రేన్ తో పులమాల వేసి ఘన స్వాగతం పలికారు. యాక్ట్ 30 ఉందని జైలు నుండి నడిచి వెళ్ళడానికి వీల్లేదని పోలీసులు వింత చేష్టలు చేశారు. కారులో వెళ్తూ కారుపై నుండి ప్రజలకి, జనసైనికులకి అభివాదం చేస్తూ వెళ్తుంటే కారుపై నుండి అభివాదం చేయకూడదు, ప్రజలకి కనపడకుడదని అడుగడుగునా అడ్డుకున్నారు. అడుగడుగునా పోలీసులు అడ్డుకుంటూ కనపడ్డ జనసేన కార్యకర్తలను తరిమించి లాఠీ ఛార్జ్ చేసి, ఆఖరికి వినుతని, భర్త చంద్రబాబుని కారు లోపలకి ఎక్కించి పోలీసు బలవంతంగా శ్రీకాళహస్తి పట్టణం లోని వారి ఇంటికి పంపారు. ఇంటికి వెళ్లే దారి చుట్టూ పోలీసులని పెట్టి కార్యకర్తలను ఆఖరికి ఇంటి వద్దకు కూడా రానివ్వకుండా అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి ప్రోద్భలంతో పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించి వింత వింతగా ప్రవర్తించి అడుగడుగునా కారు కి అడ్డు పడుతూ జైలు నుండి కోటా చంద్రబాబు ఇంటికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు గురిచేయడం హేయమైన చర్య అని అన్నారు. ఎమ్మెల్యే ఇంతలా జనసేన పార్టీ అంటే భయపడి పోలీసులను అడ్డు పెట్టుకొని ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడడం నీచ రాజకీయాలకు ప్రతీక. త్వరలో ప్రతి దానికి ప్రజలచే సమాధానం చెప్పించే రోజు ఉందని హెచ్చరిస్తున్నామన్నారు. జైలు వద్ద కోటా చంద్ర బాబుకి స్వాగతం పలకడానికి జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్, జీడీ. నెల్లూరు ఇంఛార్జి పొన్ను యుగంధర్, పీలేరు ఇంఛార్జి దినేశ్, సూళ్లూరు పేట ఇంఛార్జి ప్రవీణ్, రాష్ట్ర కార్యదర్శి ఆకేపటి సుభాషిణి, మహిళ రీజనల్ కోఆర్డినేటర్ వనజ, వీర మహిళలు నాయకులు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జీవితం తెరిచిన పుస్తకం : మర్రాపు సురేష్

**గజపతినగరం (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జీవితం తెరిచలం పుస్తకం అని రాష్ట్ర ప్రజలందరికీ ఆయన గురించి తెలుసని, ఆయన కష్టార్జితం ప్రజలకు వివిధ రూపంలో సేవ చేస్తున్నారని గజపతినగరం నియోజకవర్గం నాయకులు మర్రాపు సురేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మీలా తండ్రిని అడ్డం పెట్టుకొని, దోచుకోలేదని, మీలా 16 నెలలు జైల్లో ఉండలేదని, రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చేయాలో తెలియక ఇలా వ్యక్తిగత జీవితాల కోసం మాట్లాడ్డం మీకే సాధ్యమని ఒక్కసారి మీ చరిత్ర కూడా గుర్తు చేసుకోండి జగన్ రెడ్డి, మాకు సంస్కారం ఉందన్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న జగన్ రెడ్డి వ్యక్తిగతంగా అత్యంత నీచమైన స్థాయికి దిగజారి మాట్లాడితే ఎలా? అని మర్రాపు సురేష్ గజపతినగరం నియోజకవర్గం నాయకులు మండిపడ్డారు. పవన్ కళ్యాణ్‌పై జగన్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన అసహనానికి నిదర్శనమన్నారు. ప్రజల కోసం పోరాటం చేస్తే వ్యక్తిగత విమర్శలు చేస్తారా? మీపై మీ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తే తట్టుకోగలరా? రాజకీయాలలో అధికారం, విపక్షం అంటూ ఉండడం సహజమేనని దానిని గౌరవ ప్రదంగా తీసుకోవాలే తప్పా ఇలా వ్యక్తిగత విమర్శలకు దిగడం మంచి పద్ధతి కాదన్నారు. సమయం, సందర్భం లేకుండా నోటికి వచ్చిన్నట్లు ప్రతిపక్ష నేతలను కించపరుస్తూ మాట్లాడే ఇటువంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉండటం చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ సొమ్ముతో అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో సిఎం జగన్ రెడ్డి విద్యార్థులకు నాలుగు మంచి మాటలు చెపితే బాగుండేదన్నారు. నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్రంలో అరాచక, దుర్మార్గపు పాలన సాగుతోందని తెలిపారు. సీఎం జగన్ రెడ్డికి అభద్రత భావన ఉండటం వల్లనే తమ అధినేత పవన్ కళ్యాణ్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. తప్పుడు ప్రచారంతో ప్రజల్ని మోసగిస్తున్నారని మండిపడ్డారు.

## నిరూపయోగకరంగా ఉన్న బోరు బావులను పూడ్చేయండి

**రాజంపేట (జనస్వరం) :** జిల్లాలోని టి.సుండుపల్లి మండల పరిధిలో ఇటీవల కాలములో కుప్పగుట్టపల్లి గ్రామములో బోరుబావిలో పడి వ్యవసాయ ఆధారిత రైతు బయటికి రాలేని పరిస్థితిలో మరణించారు. ఈ వార్త మండలంలోని ప్రజలకు తీవ్ర మనోవేధనను మిగిలించిందని జనసేన నాయకులు రామశ్రీనివాసులు అన్నారు. ఇలాంటి బోరుబా వులు మండలంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిరుపయోగంలేని, బోరువేసి నీళ్ళుపడని బోరుబావు లను, పెద్దగుంతలను రెవెన్యూ, మున్సిపాలిటీ, పంచాయితీ అధికారు లచే గుర్తించి భవిషత్తులో ఎవరికి ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా నివారించగలిగితే ప్రభుత్వము తరపున నష్టపరిహారం చెల్లించడం అవసరం ఉండదన్నారు. పోలీసు, రెవెన్యూ, మునికిపాలిటీ, పంచా యితీ మొదలగు శాఖలవారిని అప్రమత్తం చేసినచో బోరుబావిలో పడిన తర్వాత వచ్చే అధికారులకు వ్యయప్రయాసలు, ప్రజలు బోరు బావుల ద్వారా ప్రాణ నష్టాలు, సమస్యల బారిన పడకుండా చూడాల న్నారు. సంభంధిత అధికారులు ద్వారా తక్షణమే తగు చర్యలు తీసుకో వాలని, అలాగే ఉపయోగంలో ఉన్న బోరుబావులకు రక్షణగా గోడల ను, కంచేలను నిర్మించుకొనులాగా బోరుబావుల రైతులను, యజమానులను చైతన్యపరచి, గడువుతో కూడిన నోటీసుల ద్వారా తెలియజేసి తగు చర్యలు, సూచనలు సంభంధిత అధికారుల చేత అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అప్రమత్తం చేయగలరని జనసేన పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# విద్య, వైద్యం, అభివృద్ధికి నోచుకోని పత్తికొండ

**పత్తికొండ (జనస్వరం) :** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో విద్యా వైద్యం అభివృద్ధికి నోచుకోవడం లేదు అని ఆర్డిఓకి జనసేన పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు సీజీ రాజశేఖర్ మాట్లాడుతూ, పత్తికొండ టౌన్ నందు ప్రధానంగా మూడు సమస్యలున్నాయి,

– విద్యలో భాగంగా ఆదర్శ పాఠశాలలో గత సంవత్సరం గణితం జువాలజీ బడినతో పాటు కంప్యూటర్ కోర్సులకు సంబంధించిన ఉపాధ్యాయులు లేరు అందువలన ఈ స్కూల్లో చదువుతున్న 700 మంది విద్యార్థులు చదువుకోలేక ఇబ్బందులు పడుతున్నారు, మరి కొందరు విద్యార్థులు చదువుకోలేక మధ్యలోనే ఆపేస్తున్నారు,

– వైద్యం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం లేదు, ముఖ్యంగా పత్తికొండలో ముప్ప కొడుకుల ఆసుపత్రి కావడంతో చుట్టుపక్కల గ్రామాల వారి ఆస్పత్రికి వివిధ రకాల వైద్యం కోసం వస్తున్నారు, రాత్రి సమయంలో వైద్యులు లేక రోగులు అత్యవసర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, ఏదైనా అత్యవసరం అయితే ఆదోని కర్నూలుకు తరలిస్తున్నారు, ఇక్కడ వైద్యం అందకం మార్గం మధ్యలో చాలామంది మరణిస్తున్నారు,

– పత్తికొండ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని తీసిన డ్రైనేజీ కలవ ద్వారా వివిధ షాపులు వారు ఇంటి లోపలికి వెళ్లే కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారు, ఎక్కువగా వృద్ధులు చిన్నపిల్లలు రాత్రి సమయంలో కాళ్లు కింద పడి ప్రమాదాలు గురవుతున్నారు. ప్రస్తుతం పనులు జరగకపోవడంతో తీసిన కాలువ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం, పైన తెలిపిన సమస్యలను పరిష్కరించాలని లేని ఎడల జనసేన పార్టీ ఆధ్వర్యంలో అందరం చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, చాంద్ భాష, వడ్డే విరేష్, ఎర్ర స్వామి, పులి శేఖర్, రామాంజనేయులు, శివకుమార్, రమేష్, వినోద్, హరి తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి ప్రముఖ వ్యాపారవేత్త శ్రీరామ

**మదనపల్లి (జనస్వరం) :** మదనపల్లికు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీరామ రామాంజనేయులు మరియు వారి కుమారుడు శ్రీరామ హరిహరన్ పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. అధ్యక్షుల వారు పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారికి మదనపల్లి జనసేన పార్టీ, జనసైనికుల, ప్రజల తరఫున హృదయపూర్వక స్వాగతం తెలిపారు. వీరి రాకతో జిల్లాలో పార్టీ ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, దారం హరి తెలిపారు.

# రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నారు

**ఏలూరు (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ నరసాపురం సభ కనివిని ఎరుగని రీతిలో విజయవంతం అయింది.. ఆ సందర్భంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న దమనకాండలను వ్యవస్థల్ని నిర్వీర్యం పరుస్తూ చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.. దీనిమీద మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఏలూరు శాసనసభ్యుడు ఆళ్ల నానికి తాడేపల్లి ప్యాలెస్ నుంచి వస్తున్న ఒత్తుడులు వస్తున్నాయి.. అది తట్టుకోలేక నిన్న వారు ప్రెస్ మీట్ పెట్టారు.. అమాయకత్వమైన శాసనసభ్యులు ఆళ్ళనానిని అడుగుతున్నాం.. వ్యవస్థలు ఏమి విఫలమైందని ప్రశ్నిస్తున్నాం.. జగన్మోహన్ రెడ్డి కన్నా చాలా సీనియర్ అయినా శాసనసభ్యుడుగా చాలా ఉన్నతమైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా పని చేసిన మీ కళ్ళకు కనపడటం లేదా?? మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయింది.. ప్రధానంగా మీరు చేసిన ఈ వైద్య ఆరోగ్యశాఖ పూర్తిగా విఫలమైంది.. ఇక్కడ వైద్యం అందని పరిస్థితి కనిపిస్తుంది.. ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి పాత బిల్డింగు లకి రంగులేసి మీరు ఆర్భాటం చేస్తున్నారు.. జనరల్ పేషెంట్లకి అడ్మిషన్ లేదు..ఇతర ఆస్పత్రికి తరలించడం జరిగుతుంది ఈ పరిస్థితిని ఇక్కడ చూస్తునే ఉన్నాం.. ఈరోజున ఏదైతే వ్యవసాయ కేంద్రాలు ఉన్నాయో రైతులకు సకాలంలో డబ్బులు అందడం లేదు.. వాళ్ల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొను గోలు చేయడం లేదు.. అనేక రకాల సాకులు చెప్పి వాళ్ళని మోసం చేస్తున్నారు. ఏలూరులో డ్రైనేజీ వ్యవస్థ చాలా తీవ్రంగా ఉంది.. మీ దగ్గర ఉన్న ఏకైక వ్యవస్థ వాలంటరీ.. వాలంటరీ వ్యవస్థ మాత్రమే పని చేస్తుంది.. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఢిల్లీలో కూర్చొని వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు.. ఇవన్నీ మీకు కనిపించడం లేదా?? స్థానిక పంచాయతీ సర్పంచులు విచారణ చేస్తున్నారు.. మీ కళ్ళకు కనిపించడం లేదా?? వ్యవస్థలు అన్ని విఫలమవుతూనే ఉన్నాయి.. మీకు కనిపించడం లేదా?? మండల వ్యవస్థలు, జిల్లా వ్యవస్థలు విఫలమైంది.. మీ దుర్మార్గమైన ముఖ్యమంత్రి జగన్ అనేక రకాల లూటీలు చేయడం లేదా అని ప్రశ్నిస్తున్నాం.. ఈరోజు ఎక్కడపడితే అక్కడ ఆడపిల్లల మీద అత్యాచారాలు జరుగుతున్నాయి.. పోలీసు వ్యవస్థ విఫలమైంది.. పోలీసు వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారు.. పట్టపగలు నడిరోడ్డు మీద హత్యలు జరుగుతున్నాయి.. బురఖాలు వేసుకుని వచ్చి మరీ హత్యలు చేస్తున్నారు.. ఇవి మీ కళ్ళకు కనిపించడం లేదా? ఇవన్నీ చూస్తుంటే మీ ప్రభుత్వంలో ఉన్న వ్యవస్థలు విఫలమైనట్టు కాదా? ఇరిగేషన్ శాఖ ఎక్కడైనా ఉందా ? పోలీసు వ్యవస్థల్ని మీరు జేబులో పెట్టుకున్నారు.. ఇతర పార్టీల నాయకులు ప్రజా సంఘాలు ఏవైనా ప్రశ్నిస్తే వాళ్ల ను నిర్బంధించి కేసు పెట్టి జైలుకు పంపిస్తున్నారు.. ఇది ప్రజాస్వామ్యమా? ప్రజాస్వామ్యం వ్యవస్థని ఖూనీ చేస్తున్నారు.. డా.బి.ఆర్. అంబేద్కర్ అందించినటువంటి రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి కాలరాస్తున్నారు.. ఇతర ఏ యొక్క వ్యక్తికి ఆంధ్రప్రదేశ్ లో జీవించే స్వేచ్ఛ లేదు.. ఎక్కడ ఇండస్ట్రీ లేదు.. రాష్ట్రంలో ఉభయగోదావరి జిల్లాలో ఉన్నటువంటి భూములు ఏదైతే ఉన్నాయో మీరు దోచుకుంటున్నారు.. మైనింగ్ డిపార్ట్మెంట్ గుర్తుకు రావడం లేదా? ఆ శాఖలు ఎక్కడైనా పని చేస్తున్నాయా? ఇలాంటివన్నీ పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తారు ప్రశ్నిస్తూనే ఉంటారు.. పవన్ కళ్యాణ్ ఒకటే చెబుతున్నారు రాజకీయ నాయకుడిగా ఉండి తప్పు చేస్తే మమ్మల్ని ప్రశ్నించండి.. వ్యవస్థ అన్ని విఫలమవుతోంది.. ఇలాంటివన్నీ సరి చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి.. ప్రజల్లో ప్రశ్నించే తత్వం రావాలి.. ఏ రాజకీయ నాయకుడైన ఏ ప్రభుత్వమైనా ఆఖరికి నన్నైనా గాని ప్రశ్నించండి.. అందరి ముందు నిలబెట్టండి.. ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది.. చట్టపరంగా చట్టం మీద ప్రమాణం చేసిన మీ వైసీపీ మంత్రులు గాని, ఎమ్మెల్యే గాని, కొంత మంది ఎంపీలు గాని అసభ్యకరమైనటువంటి పదజాలాలతో బూతుల పురాణం తీసుకొచ్చింది మీ నాయకులు మీ పార్టీ వాళ్లు కాదా?? పవన్ కళ్యాణ్ ఏమన్నారు.. వ్యవస్థలు విఫలమైంది.. దీన్ని సరి చేయాల్సిన బాధ్యత ప్రజలపై ప్రభుత్వంపై ఉంది.. ఇంకొకసారి పవన్ కళ్యాణ్ మీద లేనిపోని ఆరోపణలు అవాకులు చవాకులు పేల్చితే చూస్తూ ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, నగర కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, బుద్ధా నాగేశ్వరరావు, జనపరెడ్డి తేజ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## "సంక్షేమం" పేరుతో సోమరిపోతులను చేస్తున్నారు

**శృంగవరపుకోట (జనస్వరం) :** ఈ సమావేశం ఉద్దేశించి జనసేన నేత వబ్బిన సన్యాసి నాయుడు ప్రసంగిస్తూ సీఎం జగన్ సంక్షేమ పథకాలు పేరు చెప్పి ప్రజలను సోమరపోతులను చేస్తున్నారని శృంగవరపుకోట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఒబ్బిన సన్యాసినాయుడు మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఎస్ కోటలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేర్లు చెప్పి జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ, అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా, ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా తాకట్టు పెట్టే పరిస్థితికి దిగజారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకులు, విద్యుత్తు, రవాణా చార్జీలను అమాంతంగా పెంచి పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణ స్థాయి కుంటుపడేలా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీ, ప్రభుత్వ భూముల దోపిడీ వంటి రకరకాల దోపిడీలను చేస్తూ, ప్రజలకు మసి పూసి మారేడు కాయను చూపిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైసిపి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టేందుకు అఖిల పక్షంతో కలిసి జూన్ 30వ తేదీన కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

## రాజీవ్ కాలనీ పంచాయతీలో ఇంటింటా జనసేన

**అనంతపురం (జనస్వరం) :** రాజీవ్ కాలనీ పంచాయతీలో రిక్షా కాలనీలో జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ అధ్యక్షులు మురళీకృష్ణ, భవాని నగర్ మంజునాథ్, మహేష్, జిలాన్, బండారు తేజ, యువ తేజ, దేవరాయల విజయ్, వెంకట రమణ ప్రసాద్ బాల కార్తీక్, ముకుంద, వెంకట సాయి కృష్ణ, ధీరజ్, ఇమ్రాన్, వెంకటకృష్ణ, సాయి, ప్రవీణ్ కుమార్, రషీద్, నారాయణ నాయక్, సురేంద్ర, హేమంత్ నాయక్, వరప్రసాద్, కళ్యాణ్, కర్ణ, ప్రసన్న నాయక్, రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను తీరుస్తాం

**నెల్లిమర్ల (జనస్వరం) :** నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షురాలు లోకం మాధవి పుసపాటిరేగ మండలం, చింతపల్లి గ్రామ దేవత శ్రీ సామాలమ్మ తల్లిని దర్శించు కునేందుకు, అలాగే ఆశీర్వచనాలు పొందుట కు చింతపల్లి విచ్చేశారు. చింతపల్లి గ్రామ పంచాయతీలో ఎన్నో దశాబ్దాలు నుంచి వెలుగును నింపుతున్న శ్రీ సామాలమ్మ తల్లికి గుడి కట్టించడం మంచి శుభ పరిణామంగా భావించారు. శ్రీ సామాలమ్మ ఆలయ నిర్మాణానికి తమ వంతు బాధ్యతగా నిర్మాణానికి కావలసిన గ్రానైట్ రూపం లో గాని లేదా గ్రిల్స్ రూపంలో గాని రూ.లక్ష 50 వేలు విరాళంగా ప్రకటించారు. తన పర్యటనలో భాగంగా మాధవి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రజలు ముఖ్యంగా చెప్పినటువంటి సమస్య నీటి కొరత, తాము ఎన్నో ఏళ్ల నుండి ఈ సమస్యను ఎదుర్కొంటున్నామని, మంచినీరు దొరకడం తమకి ఎంతో కష్టతరంగా మారిందని, ప్రభుత్వ యంత్రం గాని స్థానిక నాయకత్వాన్ని ప్రశ్నిస్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని చింతపల్లి గ్రామస్తులు వాపోయారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చినాక నియోజకవర్గంలో చేపట్టబోయే మొట్టమొదటి ఇంటింటికి కులాయి అని తాను ఇతర నాయకులు లాగా ఎన్నికల సమయంలో కల్లి బుల్లి మాటలు చెప్పనని ఎంతో చిత్తశుద్ధితో రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజల బాగునే తన ముఖ్య ఉద్దేశమని మాధవి తెలియజేశారు.

## సంకుపత్తిలో జరిగిన భూ అవకతకులపై విచారణ జరిపించాలి

**పాడేరు (జనస్వరం) :** జనసేన మురళి మాట్లాడుతూ అమాయక గిరిజనులకు తెలియకుండానే భూములు రిజిస్ట్రేషన్ జరిపించినట్లు మందు తాగించి మభ్యపెట్టి భూకబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అక్కడ ఉన్న గిరిజనులకు సుమారుగా 200 పైగా ఎకరాలు భూములు కబ్జాయినట్లు అక్కడున్న గిరిజనులు జనసేన పార్టీకి తెలియజేశారు. ఆన్లైన్లో వారి పేర్లు ఉన్నప్పటికీ దీనిపై స్పందనలో ఫిర్యాదు చేశారు. గత నెల 09 తేదిన గ్రామస్తులు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు విచారణ జరగకపోవడం స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం సంకుపర్తి గ్రామాలలో రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు విచారణ జరిపించుటకు వెళ్లలేకపోవడం వల్ల రెవెన్యూ అధికారులుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. దీనిపై జనసేనపార్టీకి సంకుపర్తి గ్రామస్తులు తెలియజేసి ఉన్నారు. ఎవరి భూమి ఏ సర్వే నెంబర్లు తెలియక సర్వే కూడా చేయించకుండా AGREEMENT OF SALE CUM (GPA) ద్వారా ప్రజల భూములు దోచుకుంటున్నారు. భూ రాక్షసులు దీనిపై నిజమైన విచారణ జరిపి ప్రజలకు మేలు చేయలి లేనియెడల ఈ భూములు ఈవిధంగా చేస్తే గ్రాములు వదిలి అక్కడ నుంచి వేరే గ్రామానికి పారిపోయే పరిస్థితి ఉంది. కాబట్టి ప్రజలకు మేలు చేయని యెడల జనసేన పార్టీ ఉద్యమానికి రెడీ చేస్తుంది. వారు ఎంతటి వారు అయినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మురళి డిమాండ్ చేశారు.

## మానవత్వం చాటిన గుడివాడ పట్టణ జనసైనికులు

**గుడివాడ (జనస్వరం) :** స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో బక్రీద్ పండగ సందర్భంగా ఆకలితో ఉన్న అనార్థులకు ఆకలి తీర్చి గుడివాడ పట్టణ జనసైనికులు మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ నాయకులకు, ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నానని, భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సాంకేతమైన ఈ పండగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారని, ఈ పండగ సోదర భావం ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందని తమకు కలిగిన దాంట్లో నుంచే ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండగ చాటి చెబుతుందని, ఆ ఆలోచనతో ఆకలితో ఉన్న అనార్థులకు ఆహారం అందజేయడం జరిగిందని తెలియజేసినారు కుల మతాలతీతంగా కలిసికట్టుగా ఉండి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని, రానున్న రోజుల్లో ప్రజల సమస్యల మీద పోరాడతామని తెలియజేశారు, ఆర్కే వారియర్స్ కు, జనసేన నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మీరా షరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్ తేజ్, భాగి సుమంత్, శ్రీరామ్, జనసైనికులు పాల్గొన్నారు.

## కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 313వ రోజున 9వ డివిజన్ నవాబుపేట నజీర్ తోట లో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్ళిన కేతంరెడ్డి ప్రజా సమస్యల ను అధ్యయనం చేసి ఆ సమ స్యల పరిష్కారం దిశగా తమవంతు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అడ్డగోలు విధానాలతో విసిగి వేసారి పోయిన ప్రజలందరూ పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి గా కావాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. వారాహి విజయ యాత్రకి వస్తున్న స్పందన చూసి అధికార వైసీపీకి కంటి మీద కునుకులేకుండా పోతుందన్నారు. రానున్న ఎన్నికల అనంతరం ఏది ఏమైనా సరే ప్రజలందరి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కానున్నారని, ఇందులో తమకు ఎలాంటి సందేహాలు లేవని కేతంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీని గద్దె దింపుతాం.. అనంతలో జనసేన జెండా ఎగురవేస్తాం..

**అనంతపురం (జనస్వరం) :** నాలుగున్నర సంవత్సర కాలంలో అధికార వైసిపి అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ%ా% జనసేన అధికారంలోకి వస్తే జరగబోయే మేలును వివరిస్తూ ఈనెల 9వ తేదీ నుండి జనసేన జయభేరి కార్యక్రమానికి అంకురార్పణ చేయనున్నట్లు జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్ గారు తెలిపారు. శనివారం స్థానిక సప్తగిరి సర్కిల్ లోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వరుణ్ గారు మాట్లాడారు. జన సేన జయభేరి కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజక వర్గంలోని 50 డివిజన్లు, నాలుగు పంచాయతీలలో విస్తృతంగా పర్యటిస్తామ న్నారు. స్థానిక నాయకులను సమన్వయం చేసుకొని.. స్థానిక ప్రజలతో మమే కం అవడం ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. అలాగే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో ఇచ్చే హామీలకు విస్తృత స్థాయిలో ప్రచార కల్పిస్తూ.. జనసేన పార్టీని ఆదరించి, అధినేత పవన్ కళ్యాణ్‌ని ఆశీర్వదించా లని విజ్ఞప్తి చేస్తామన్నారు. వైసిపి అధికారంలోకి రాకముందు అనంత నగర ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలు చేశారో నాయకులను నిలదీస్తా మన్నారు. ప్రభుత్వ పథకాలను వైసిపి కార్యకర్తలకు మాత్రమే పరిమితం చేసిన అన్యాయాన్ని ఎదిరించి.. స్థానిక సమస్యలపై సమరభేరి ముగిస్తూ జనవాణి వినిపిస్తామన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో వైసిపిని గద్దె దింపుతాం.. ముమ్మాటికి అనంతలో జనసేన జెండా ఎగురవేస్తామని టి.సి.వరుణ్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కుమ్మర నాగేంద్ర, కార్యదర్శిలు రాపా ధనుంజయ్, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, జయమ్మ, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, రోళ్ళ భాస్కర్, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్ భాషా, కార్యదర్శులు జక్కిరెడ్డి పద్మావతి, సువర్ణమ్మ, లాల్ స్వామి, మురళి, విశ్వనాధ్, శేషాద్రి, సంపత్, వెంకటేష్, వెం కటరమణ, ఆకుల ప్రసాద్, ఆకుల అశోక్, వీరమహిళలు అనసూయ, నాయ కులు హిద్దు, జయకృష్ణ, ఎస్‌కేయూ రమణ, మధు, నవీన్, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కార్యవర్గ సమావేశం

### విజయవంతం చేయాలని నకరికల్లు మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ నాగుర్ వలీ పిలుపు

**నకరికల్లు, (జనస్వరం) :** జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు ఆదేశాల మేరకు ఆదివారం చిలకలూరి పేట నియోజకవర్గం గణపవరం గ్రామంలో మండలనేని వారి కళ్యాణ మండపం జిల్లా కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేసినట్లు మం డల ఉపాధ్యక్షుడు సయ్యద్ నాగుర్ వలీ తెలి పారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గం మం డలాల అధ్యక్షులు కార్యవర్గం మొత్తం తప్పని సరిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు పనిచేస్తా

### కందుల నాగరాజు

**విశాఖపట్నం (జనస్వరం) :** ప్రజా సమస్యల పరి ష్కారానికి అహర్నిశలు పనిచేస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం గురువారం నాటికి 68వ రోజు కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నియో జకవర్గంలోని పలు ప్రాంతాలలో ఆయన పర్యటిం చారు. ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి ప్రజలను కలిశారు. వారి సమస్యలను నియరుగా అడుగు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 34వ వార్డులో జెండా చెట్టు ప్రాంతంలో పుష్పవతి అయిన జెస్మిత అనే అమ్మాయికి అలాగే లక్ష్మీ దేవి పేటలో పుష్ప వతి అయిన శ్రావణి అనే మరొక అమ్మాయికి పట్టు బట్టలు, వెండి పట్టీలు అందజేశారు. అనంతరం డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సేవ చేయడమే తన ధ్యేయంగా చెప్పారు. నియోజకవర్గంలో చాలా మంది నిరుపేదలకు ప్రభుత్వం నుంచి సరైన సహాయం లభించక ఎన్నో సమస్యలతో అవస్థలు పడుతున్నారని చెప్పారు. అధికార పార్టీ కేవలం తమ పార్టీ వాళ్లకు మాత్రమే సహాయం చేస్తుందని ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన వారికి మాత్రం ప్రభుత్వం మొండి చేయి చూపిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయని తెలిపారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వం నుంచి వస్తున్న ఎన్నో అడ్డంకులను, సవాళ్లను ఎదుర్కొని ప్రజల కోసం పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో

ప్రజలను చైతన్యవంతం చేసేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల మంచి కోసం తను ఏమి చేయడానికి అయినా సరే సిద్ధం గా ఉన్నట్లు పేర్కొన్నారు. పవనన్న ప్రజా బాట కార్యక్రమం నియోజకవర్గంలో కొనసాగుతుందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నరేష్, ప్రసాద్, హరీష్, ఆంటోనీ శేఖర్, రఘు, మణి, సాయి, సునీత, మంగ, రాజే శ్వరి, దుర్గా, కుమారి, దక్షిణ నియోజవర్గం యువ నాయకులు కేదార్నాథ్, బద్రీనాథ్ జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలపై స్పందించాలి

**ఎమ్మిగనూరు (జనస్వరం) :** సీఎం జగన్ వ్యక్తిగత విమ ర్శలు మానేసి ప్రజలకు మీరు ఇచ్చిన హామీలపై స్పం దించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కాసా రవి ప్రకాష్, కరణం రవి, రాహుల్ సాగర్, లు మాట్లాడుతూ సీఎం జగన్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు మానేసి పవన్ కళ్యాణ్ లేవనెత్తిన ప్రజా సమస్యలపై స్పందించాలని రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు తాను మేనమామ అని గొప్పగా చెప్పుకునే సీఎం విద్యార్థులకు నేర్పించేది వ్యక్తిగత విమర్శలేనా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రతి ఇంట్లో ఇద్దరికి అమ్మఒడి ఇస్తామన్న మేనమామ హామీ ఏమైందని అలాగే 45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానన్న హామీ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తాను అన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటు పోతే మీరు ఇచ్చిన హామీలు చాలా ఉన్నాయన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించడం సహజమేనని ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నాయకుడు పవన్ కళ్యాణ్ లేవనెత్తినప్పుడు అధికార పక్షంలో ఉన్న మీరు ఆ సమస్యని ఎలా పరిష్కరిస్తారో ప్రజలకి మెరు గైన సౌకర్యాలు ఎలా అందిస్తారో తెలపాలని దాన్ని పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలు చేయడం ఏమాత్రం సమంజసం కాదని హెచ్చరించారు. ఇప్పటికైనా సీఎం వ్యక్తిగత విమర్శలు మానేసి ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, నవాజ్, రవి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు నాలుగో భార్య జగన్ రెడ్డి : సి.జి రాజశేఖర్

**పత్తికొండ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకుడు సిజి రాజశేఖర్ మాట్లాడుతూ పాలసీల గురించి మాట్లాడలేని చాతకాని చచ్చు వెదవలను ఎన్నుకున్న ప్రజలకు వంద నం.. 11 రోజులుగా పవన్ కళ్యాణ్ ఎక్కిన వాహనం వరాహి కాదని.. వారాహి నువ్వు ఎంత మతమార్పిడి కుటుంబంలో పుట్టిన కొంచం పాలి స్తున్న ప్రజలు కొలిసే దేవుళ్ళ పేరు తెలుసుకోవాల న్నారు. మాట్లాడితే పెళ్ళిళ్ళు అనే మాట తప్ప నాలుగు న్నర సంవత్సరాల్లో నువ్వు చేసిన ప్రగతి గురించి చెప్పడం రాదన్నారు. పెళ్లిళ్ల గురించి మాట్లాడుదాం అంటే చదువుకున్న చదువు, గురువులు నేర్పిన సంస్కా రం ముందు ఒక వ్యక్తిని తిట్టాలంటే ఇంట్లో ఆడపడుచు ను మాట అనాల్సి వస్తుందని నా నోటిని అదుపు చేసు కుంటున్నామన్నారు. మీరు పవన్ కళ్యాణ్ పెళ్లిళ్ల వ్యవ హారం గురించి మాట్లా డాలనుకున్నప్పుడు మీ తాత, మీ బాబాయ్, మీ చెల్లెలు గురించి మాకు మాట్లాడటం మొదలుపెడతామన్నారు. అవును పవన్ కళ్యాణ్ అవేశం తో ఊగిపోయే మాట్లాడు తాడు. ఎందు కంటే ప్రజా సమస్యను తన స్వంత సమ స్యగా భావిస్తే ఆవేశమే వస్తుందన్నారు. ఐనా మీరు మాట్లాడాలంటే ముందు సరైన తెలు గు రాదు. సమస్య నీది అనే భావన లేదు ముఖ కవలికల్లో దొరికితేనే నువ్వు మాట్లా డితే 10సెకండ్లకొకసారి పేపర్ చుసుకొకపోతే ఫ్లో పోతుంది. సీఎం నిజాయితీ పరుడు ఐతే పాలసీలతో సమాధానం చెప్పడానికి ప్రజా వేదిక ఏర్పాటు చేస్తామ న్నారు. వచ్చి రుజువులు చూపించి నిజాయితీని నిరూ పించుకోవడానికి ప్రయత్నం చేయాల న్నారు. అప్పుడు పవన్ కళ్యాణ్ మాట్లాడింది తప్పు అని రుజువు చెయ్యి.. ఐనా మీ 60:40 విషయం చెబుతా ను. చంద్రబాబు నాయుడు పాలించిన 5 సంవత్సర కాలంలో నువ్వు పాలించిన 41/2 సంవత్సరంలో ఒక్‌రి మీద ఒకరు ఇంతవరకు ఒక ఆరోపణను నిరుపించ లేదు అంటేనే అర్ధం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి స్థాయి మరిచి దిగజారుడు మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు.

# కపర్తి సినిమా థియేటర్లో విధ్వంసం

### - అరాచక మూకలపై పోలీస్ కమిషనర్ విచారణ చేపట్టాలి

**విజయవాడ, జూలై 1 (నవభూమి) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇం చార్జ్ పోతిన మహేష్ తన పార్టీ కార్యాల యంలో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో కపర్థి సినిమా థియేటర్లో పవన్ కళ్యాణ్ సినిమా ప్రదర్శన సమయంలో గొడవ విషయమై పోతిన మహేష్ స్పందిస్తూ శుక్రవారం రాత్రి కపర్థి థియేటర్ లో పవన్ కళ్యాణ్ సినిమా ప్రదర్శన సమయంలో పవన్ కళ్యాణ్ అభిమానుల ముసుగులో వైసీపీ గుండాలు సీట్లు చించేసి, స్క్రీన్ కోసి అల జడి సృష్టించి, పవన్ కళ్యాణ్ ఇమేజ్ ను డామేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో కొంత మంది వైసీపీ నాయకులు వైసిపి గుండా లు థియేటర్లో అలజడి సృష్టించారని, దీనిపై నగర పోలీస్ కమిషనర్ విచారణ జరిపించి, బాధ్యులు ఎవరైనా సరే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతు న్నామన్నారు. ఈ విలేకరుల సమావేశం లో డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివా సరావు కొరగంజి రమణ అమీర్ భాష జనసేన నాయకులు తమ్మిన రఘు సావి న్కర్ నరేష్, పులి చేరి రమేష్, మర్జి, సుఖాసి భాను, పైల పవన్, శ్రీనివాస్, బైపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ బటన్‌ని రిపేర్ చేయాలి : కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యం లో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 315వ రోజున 9వ డివిజన్ నవాబుపేట నజీర్ తోట రంగనాథ నగర్ లో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్ళిన కేతంరెడ్డి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం దిశగా తమవంతు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లా డుతూ ఇప్పటికే విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై రెండు వారాలకు పైగా గడచిందని, గత విద్యాసంవత్స రానికి సంబంధించి సీఎం జగన్ హామీ ఇచ్చిన అమ్మఒడి నగదు జమకి ఆయన బటన్ నొక్కి నాలుగు రోజులు గడుస్తున్నా నగరంలో అనేకమంది తల్లుల ఖాతాల్లో ఇంకా ఆ నగదు జమ కాలేదని, ఈ సీఎం జగన్ రెడ్డి గారి బటన్ ని రిపేర్ చేసే రోజులు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఏ ఏడాదికి ఆ ఏడాది15వేల రూపాయల నగదు వేస్తామనే హామీ కాస్తా మరుసటి ఏడాదికి వేసేలా మారిందని, 15వేలు కాస్తా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ, సదుపాయాల పేరుతో 13వేలుగా మారిందని, మరి ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 2వేలు ఎందుకు కోత వేసారంటే ఈ ప్రభుత్వం వద్ద సమాధానం లేదని దుయ్యబట్టారు. 5 సంవత్సరాల తమ ప్రభుత్వంలో

ప్రతి ఏడాది ఇస్తామన్న ఈ పథకం ఇప్పటికి 3 సార్లు మాత్రమే అమలు అయిందని, ఇప్పుడు ఎన్నికలు సమీపి స్తుండడంతో ఇక ఇదే చివరి అమ్మఒడి అని అన్నారు. వచ్చే ఎన్నికల అనంతరం ఏర్పాటు కానున్న పవనన్న ప్రభుత్వంలో విద్యారంగానికి పెద్ద పీట వేసి ఫిన్ ల్యాండ్ తరహా విద్యావిధా నాన్ని అమలుపరుస్తామని, ప్రభుత్వ పాఠశా లలు, కళాశాలలు, యూనివర్సిటీలను అత్యాధునిక సదుపాయాలతో ఆధునీకరి ంచి ప్రతి సంస్థలో అత్యుత్తమ టీచర్లను పెట్టి ఉచితంగా బోధన సాగిస్తామని, ప్రజలు ప్రైవేట్ విద్యాసంస్థలను మరచిపో యేలా పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాగానే ప్రణాళికలు ఉంటాయని కేతంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ ఏరియా మీ వైసీపీ జాగీర్ ఏం కాదు : గునుకుల కిషోర్

**నెల్లూరు (జనస్వరం) :** నగర డివిజన్ వైసిపీ కార్పొరేటర్లకు వారి బంధువులకు ఆ ప్రదేశాన్ని రాసిచ్చి నట్టుగా వ్యవహరిస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు.. అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరు సిటీ స్టాన్ హౌస్ పేట ఎస్బిఎస్ కళ్యాణ మండపం ముందు ఈ రోజు మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరు సిటీ కార్పొరేటర్లు, వారి బంధువులు పెత్తందారులుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామానికి విరుద్ధంగా వేరే పార్టీ మా డివిజన్లోకి రాకూడదు వేరే నాయకులు తిరగకూడదు అంటూ సైనికులను బెదిరిస్తున్నారు. రెండు నెలల క్రితం కూడా మా జనసేన స్థానిక జనసేన ఆరో వార్డు ఇంచార్జ్ సుమంత్ జనసేన నాయకులను తీసుకొచ్చినప్పుడు.. దశాబ్దాలుగా వారు పనిచేసుకునే షాపుల ముందు ఉన్న పట్టలను తొలగించి అధికారులు గందరగోళం చేశారు. పైపెచ్చు స్థానిక నాయకులకు క్షమాపణలు చెప్తే పర్వాలేదని చెప్పటం దారుణం%్రూ% నిన్న కలుషతమైన నీరు వస్తుంది సరిగా మంచినీరు అందట్లేదు అని తెలపడంతో ఆ ప్రదేశాన్ని విజిట్ చేసి అనంతరం స్థానిక వ్యాపారస్తుల్ని కలవడం జరిగింది. నెల్లూరు స్నేహపూరితమైన వాతావరణం ఉంటుంది. ఏ పార్టీ పెద్దలు వచ్చినా వాళ్లని షాపులకు వస్తే వ్యక్తిగత పరిచయాల వల్ల కానీ పార్టీ మీద అభిమానం కానీ వారిని గౌరవించడం సహజం. అలాగే వాళ్లకు ఇష్టం వస్తే వాట్సప్ స్టేటస్ లు కూడా పెట్టుకుంటారు.. స్థానిక కార్పొరేటర్ కుమారుడైన శ్రీధర్ అధికారులతో ఫోన్ చేయించి ఫైన్లు కట్టిస్తామని వ్యాపారం ఇబ్బంది పెడతామని బెదిరిస్తున్నారట. ఆ పిల్లోడికి సరిగా తెలిసినట్లు లేదు కనీసం ఎమ్మెల్యే గానీ వారు పై స్థాయి నాయకులని కానీ అడిగి తెలుసుకోమనండి. సరైన విషయం పరిజ్ఞానం లేక హాఫ్ నాలెడ్జ్ తో ఎవరైనా కలిసినా వాట్సాప్ స్టేటస్ ఫోటోలు పెట్టిన అధికారులతో బెదిరించి ఫైన్లు కట్టిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. శ్రీధర్ ఇది మంచి పద్ధతి కాదు మరలా ఇలా గాని జరిగిందంటే జవాబు చెప్పవలసి ఉంటుంది. ప్రజల ఓట్లతో గెలిచిన మీకు అంత గర్వం పనికిరాదు, ప్రజా స్వామ్య దేశంలో ఎవరికి ఇష్టమైన పార్టీకి వాళ్ళు మద్దతు తెలిపే అవకాశం కూడా ఉంది. మీరు సమస్యలపై సకాలంలో స్పందిస్తే అసలు ప్రతిప క్షాల ఊసే అవసరం ఉండదు. జనసేన పార్టీ నిశ్శ బ్ద విప్లవం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ని ఎంతమంది ఆరాధిస్తున్నారు. సమయం వచ్చిన ప్పుడు మా సత్తా చూపిస్తాము. అధికారం శాశ్వతం కాదు ఆ విషయాన్ని కార్పొరేటర్ లు అధికారులు మనసులో పెట్టుకొని వ్యవహరించాలి. అధికారు లు అడ్డగోలుగా ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చింది మాకు వేరే ఛాయిస్ లేదు వ్యాపారం మీదికి రైడ్ కొస్తున్నామంటూ చెప్పడం సరైన పద్ధతి కాదు. వాట్సప్ స్టేటస్ లకూ మనుషుల్ని పలకరించిందానికి తప్పు అయిపోయింది అంటూ వినతి పత్రాలు రాయాలంటే మంచి పద్ధతి కాదు. డివిజన్లో మీ వాళ్ళు తిరగలేక పోతే మీరు తిరిగి వారు బాధలు కష్టాలు, నష్టాలు కనుక్కొని పరిష్కరించడానికి చూడండి. ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, 6వ డివిజన్ జనసేన ఇంచార్జి సుమంత్, తేజ, షాజహాన్, శరవణ, వర్షన్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లి అవినీతిపై బహిరంగ చర్చకు మేము సిద్ధం

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ నగర అధ్య క్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ తన పార్టీ కార్యాలయంలో మీడియా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ వెల్లంపల్లి శ్రీనివాస రావు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై చేసిన విమర్శలకు కౌంటర్ గా ఎమ్మెల్యే వెల్లంపల్లి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి, పదే పదే మా నాయకుడు పవన్ కళ్యాణ్పై అవాకులు చేవాకులు పేలితే నీకు తగిన రీతిలో, మీ పద్ధతిలోనే బుద్ధి చెబుతామని, మెగా కుటుంబం అండ దండలతో అసెంబ్లీకి వెళ్లి నువ్వా పవన్ కల్యాణ్ ని విమర్శించేది దుర్మార్గుడా, నీకు సిగ్గు వుండాలని, ఉభయ గోదావరి జిల్లాలో వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవదని, జాబ్ క్యాలెండర్ గురించి, విశాఖ ఉక్కు గురించి, మద్యపానం నిషేధం గురించి ఇలా ప్రజా సమస్య లపై పవన్ కళ్యాణ్ మాట్లాడుతుంటే, ఆ సమస్య లపై జగన్ ఎందుకు మాట్లాడలేకపోతున్నారని, మాట్లాడే ధైర్యం ఉందా అని, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీని వాస్ రావు, వెల్లంపల్లి ట్రస్ట్ పేరుతో అనేక అక్రమాలు చేశారని, బహిరంగ చర్చకు సిద్ధమా అని, నేను ఆధారాలతో టీవీ డిబేట్ కైనా బహిరంగ చర్చికైనా సిద్ధమని వెల్లంపల్లికి సవాల్ విసురుతున్నానన్నారు. అదే విధంగా చిరంజీవి పార్టీ పెట్టడం వల్లే కదా మీరు ఎమ్మెల్యే అయ్యారని అటువంటి చిరంజీవికి నువ్వు వెన్నుపోటు పొడిచావా లేదా దీనికి మీరు సమాధానం చెప్పాలని పార్టీ వినేయంలో ముందుంది నువ్వే కదా అని పార్టీ మూసేద్దామని మాట్లాడిన వ్యక్తి నువ్వే కదా అని అందు వల్లే కదా చిరంజీవి నిన్ను అసహ్యించుకున్నది అని అన్నారు.

మీ ఇంట్లో శుభకార్యం జరిగితే కనీసం నీ ఆహ్వానాన్ని కూడా చిరంజీవి అందుకో లేదంటే నీ మీద ఎంత వ్యతిరేకత ఉందో ఒక్కసారి అర్థం చేసుకోవాలని, ఐదు రోజుల కిందట నువ్వు రాంచరణ్కి శుభాకాంక్షలు తెలియజేయ డానికి ప్రయత్నిస్తే నిన్ను తిరస్కరించారా లేదా ? దీనికి నువ్వు సమాధానం చెప్పాలని నువ్వు కూడా చిరంజీవి గురించి మాట్లాడుతున్నావని, చిరంజీవికి వెన్నుపోటు పొడిచిన మొదటి వ్యక్తి వెల్లంపల్లి శ్రీనివాసే అని, ఆ కుటుంబం పేరు ఎత్తే అర్హతే లేదన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీని వాసరావు, కొరగంజి రమణ, అమీర్ భాష జనసేన నాయకులు తమ్మిన రఘు సావిన్కర్ నరేష్, పులిచేరి రమేష్, మర్జి, సుఖాసి భాను, పైల పవన్, శ్రీని వాస్, బైపు రామ కృష్ణ పాల్గొన్నారు.

# బొబ్బిలి గ్రంథాలయం ఎప్పుడు కడతారు..?

**బొబ్బిలి (జనస్వరం) :** చదువులకు నిలయంగా ఉన్న బొబ్బిలిలో శాశ్వత గ్రంథాలయం కూడా పూర్తి చెయ్యలేని పరిస్థితులో ఈ ప్రభుత్వం, %మీరూ% గారు ఉండటం బాధాకర మని జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు అన్నారు. ఆయన మాట్లాడుతూ శాశ్వత భవనం మీరు ఇపుడు ఎలాగూ నిర్మించలేరు. కనీసం ఇప్పు డున్న తాత్కాలిక భవనంలో టాయిలెట్ సధుపాయం, పాడైపోయిన బోరింగు పునరుద్ధరణ చిల్లులు పడ్డ భవనం పైకప్పులను తీసి కొత్తవి వేసి, కనీసం పుస్తకాల స్టోరేజీకీ కొన్ని బీరువాలు అలాగే కాంపిటీటివ్ ఎగ్జామ్స్కి ప్రిపేర్ అయ్యే విద్యార్థుల కోసం అవసరమైన పుస్తకాలు అందుబాటులోకి తక్షణమే తీసుకురండి అంటూ స్థానిక ఎమ్మెల్యే శంబంగి చిన ప్పలనాయుడుకి జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు హితవు పలికారు. ఈ వారం రోజుల్లో ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేనియెడల జనసేన పార్టీ తరపున మేమే చందాలు వేసుకుని మరీ గ్రంథాలయం మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, తెర్లాం మండల అధ్యక్షులు మరడాన రవి, బలిజిపేట మండల అధ్యక్షులు బొంకురు పోల్ నాయుడు, జనసేన నాయకులు పల్లెం రాజా, పైలా సాయిరాం, గేదెల శివ, జగన్ రామభద్రపురం మండల నాయకులు చీమల సతీష్, రమేష్, సీతానగరం మండల నాయకులు శివ శంకర్ జన సైనికులు పాల్గొన్నారు.

# గుడివాడ పంచాయతీలో ఉచిత వైద్య శిబిరం

**నెల్లిమర్ల (జనస్వరం) :** నియోజక వర్గ జనసేన పార్టీ నాయకురాలు లోకం మాధవి ఆధ్వర్యంలో భోగాపు రం మండలంలోని గుడివాడ పంచా యతీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా గుడివాడ పంచాయతీకి చెందిన ఎంతోమంది పురుషులు, మహిళలు ఉచిత వైద్య సేవలను వినియోగించు కున్నారు. ముఖ్యంగా వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుడివాడ పంచాయతీకి చెందిన మహిళలు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని, మాధవికి ధన్యవాదములు తెలిపారు. లోకం మాధవి మాట్లాడుతూ గుడివాడ పంచాయతీలో ఎంతో మంది ప్రజలు, కాన్సర్తో బాధపడుతున్నారని అలాగే డయాబెటిస్, షుగర్ వ్యాధిస్తులు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా కంటి చూపుతో బాధపడుతున్న వారు ఎంతో మంది ఉన్నారని, వారందరికీ మరోసారి కంటి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి వారికి తగిన చర్యలు తీసుకుంటామని గుడివాడ పంచాయతీ ప్రజలకు తెలియజేశారు. గ్రామ ప్రజలు చెబుతున్నట్టుగా గుడివాడ పంచాయతీ యొక్క పారిశుద్ధ్యం ఎంతో దయనియస్థితిలో ఉందని అలాగే చెత్త ప్రతి వీధిలో పేరుకొని పోయి ఉందని ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల ఆరోగ్యం మీద ప్రస్తుత ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని లోకం మాధవి వండిపడ్డారు. జనసేన ప్రభుత్వం వచ్చాక ప్రజల ఆరోగ్యమే ముఖ్యధ్యేయంగా ముందుకు వెళతామని లోకం మాధవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండలం నాయకులు పల్లా రాంబాబు, గుడివాడ పంచాయితీ నాయకుడు దాలినాయుడు జన సైనికులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl